12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 2 సంచిక : 7 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శనివారం 12 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE :7 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SAT 12 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# శాంతిభద్రతలే లక్ష్యం

## 'త్రిశూల్' ఆపరేషన్‌కు సీఎం చంద్రబాబు ఆదేశం

- 'త్రిశూల్' పేరుతో ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆదేశం
- డ్రగ్స్, మహిళలపై వేధింపులు, రోడ్డు ప్రమాదాల నిర్మూలనే లక్ష్యం
- సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై కఠిన చర్యలకు దిశానిర్దేశం
- రాష్ట్రంలో నేరాల రేటు 14 శాతం తగ్గిందన్న ముఖ్యమంత్రి
- రోడ్డు ప్రమాదాల్లో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ఆవేదన



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఎస్పీలు, కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'త్రిశూల్' పేరుతో ప్రత్యేక కార్యాచరణకు ఆయన శ్రీకారం చుట్టారు. 'జీరో డ్రగ్స్, మహిళలపై వేధింపుల పట్ల జీరో టాలరెన్స్, జీరో రోడ్డు ప్రమాదాలు' లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'త్రిశూల్' పేరుతో రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, వ్యవస్థీకృతంగా సాగుతున్న వేధింపులపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు. ఈ అంశాలపై మంత్రుల కమిటీ లోతైన అధ్యయనం చేస్తుందని ఆయన తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రతి జిల్లాకు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 30 మంది కానిస్టేబుళ్లను కేటాయించినట్లు వెల్లడించారు. గంజాయి సహా మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక క్యాలెండర్ రూపొందించి

- మిగతా 2లో

### కలెక్టర్లకు సీఎం చంద్రబాబు డెడ్‌లైన్లు.. ప్రతి శాఖకు స్పష్టమైన లక్ష్యాలు



- మార్చి 2027 నాటికి దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారం
- 2027 మార్చి నాటికి 5.32 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి
- 2028 డిసెంబర్‌కల్లా ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయి కనెక్షన్
- 2027 నాటికి నూరు శాతం అక్షరాస్యత సాధన.. 50 లక్షల మంది యువతకు ఏఐలో శిక్షణ



## పూర్తి పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించాం.. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించు జగన్

- డీఎస్సీతో 16 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామన్న కేశినేని చిన్ని
- డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి జగన్ అని విమర్శ
- ఐదేళ్ల పాలనలో జగన్ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపాటు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించి 16 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిర్వహించిన ఈ మెగా డీఎస్సీపై వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీపై బహిరంగ చర్చకు రావాలని లోకేశ్ సవాల్ విసిరినా జగన్ ఇంతవరకు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. త్వరలోనే లోకేశ్ నాయకత్వంలో మరో మూడు డీఎస్సీలను విజయవంతంగా నిర్వహించి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

- మిగతా 2లో



## అల్పపీడన ప్రభావంతో ఏపీలో వర్షాలు..

### అప్రమత్తమైన ప్రభుత్వం

పెన్ పవర్ డెస్క్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో కేంద్రీకృతం కావడంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. రానున్న మూడు రోజుల పాటు ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలని సూచించారు. తీర ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున

- మిగతా 2లో

## ఏపీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. రెండు డీఏలు విడుదల

- సెప్టెంబరు జీతంతో పెంచిన డీఏ
- 2025 జనవరి నుంచి 1.82 శాతం డీఏ అమలు
- 2024 జులై నుంచి 2.73 శాతం డీఏ
- 2028లో 1.82 శాతం డీఏ బకాయిలు
- పింఛనుదారులకూ ఇదే షెడ్యూల్‌లో బకాయిలు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రెండు డీఏలను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ

- మిగతా 2లో

## నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తు కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్ అవసరం లేదు

- మాస్టర్ వీవర్ ఇచ్చే ధ్రువీరణ పత్రం, వేతన వివరాలు ఇస్తే సరిపోతుందన్న సవిత
- బ్యాంక్ స్టేట్‌మెంట్ సేకరణలో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్న మంత్రి
- అర్హులైన నేతన్నలందరికీ పింఛన్లు ఇస్తామని హామీ

- మిగతా 2లో






## ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు

### హైదరాబాద్‌లో 13 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు

- వినాయక చవితి సందర్భంగా ఖైరతాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు
- సెప్టెంబర్ 12 నుంచి 24వ తేదీ వరకు ఆంక్షలు అమలు
- ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు మళ్లింపులు
- భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాల ఏర్పాటు
- ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని నగర పోలీసుల సూచన

- మిగతా 2లో



## ఢిల్లీ నుంచి అగ్రదేశాలకు పుతిన్ సవాల్..

### 'బ్రిక్స్' బలమెంతో చెప్పిన రష్యా అధ్యక్షుడు!

- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా 40 శాతానికి పైగా ఉందన్న పుతిన్
- జీ7 వాటా 29 శాతమేనని వెల్లడి
- ఐదేళ్ల ప్రపంచ వృద్ధిలో బ్రిక్స్ వాటా సగానికి పైగానే ఉందని వెల్లడి
- జీ7 వృద్ధి వాటా 18 శాతంగా ఉందని ప్రస్తావన
- బ్రిక్స్ కోసం కొత్త పెట్టుబడి వేదిక ఏర్పాటుకు పుతిన్ ప్రతిపాదన

- మిగతా 2లో

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం

- ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత ముఖ్యం
- సముద్ర వాణిజ్యానికి పెరుగుతున్న అంతరాయాలపై ప్రధాని మోదీ ఆందోళన
- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా 40 శాతానికి పెరిగిందన్న ప్రధాని
- బ్రిక్స్ దేశాల మధ్య పెట్టుబడులు, భాగస్వామ్యం పెరగాలని పిలుపు



పెన్ పవర్ డెస్క్:ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్రయాన స్వేచ్ఛ, నావికుల భద్రత అత్యంత కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో సముద్ర వాణిజ్యానికి, సరఫరా వ్యవస్థలకు (సప్లై చైన్స్) ఎదురవుతున్న అంతరాయాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సురక్షితమైన, పటిష్ఠమైన సరఫరా గొలుసులకు, నౌకాయాన స్వేచ్ఛకు భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్'లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ కూటమి ప్రాధాన్యం దినదినాభివృద్ధి చెందుతోందని మోదీ పేర్కొన్నారు.

- మిగతా 2లో



## మార్చి నాటికి బ్యారియర్లు లేని టోల్‌బూత్‌లు: గడ్కరీ

పెన్ పవర్ డెస్క్: ఫాస్టాగ్ కారణంగా టోల్‌ప్లాజాల వద్ద వేచి చూసే సమయం గణనీయంగా తగ్గిందని, వచ్చే ఏడాది నుంచి అసలు ఆగే అవసరమే ఉండదంటున్నారు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ 2027 మార్చి కల్లా బ్యారియర్లు లేని టోల్‌బూత్‌లు

- మిగతా 2లో

## మూసీ ప్రాజెక్టుకు ఎన్జీటీలో ఎదురుదెబ్బ.. తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు

- మూసీ ప్రాజెక్టుపై ఎన్జీటీలో కొత్త పిటిషన్
- తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ
- పర్యావరణ అనుమతులపై రిటైర్డ్ ఇంజినీర్ల అభ్యంతరాలు
- 55 కి.మీ.లో 20 కి.మీ. అధ్యయనంపై ప్రశ్నలు
- ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నిర్మాణాలపై అభ్యంతరం



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరోసారి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. ప్రాజెక్టుకు సంబంధించి

- మిగతా 2లో

## తెలంగాణలో అనలాగ్ పనీర్‌పై నిషేధం

- ప్రజారోగ్యం దృష్ట్యా సర్కార్ కీలక నిర్ణయం
- తయారీ, అమ్మకాలపై ఏడాది పాటు నిషేధం విధింపు
- సెప్టెంబర్ 10 నుంచి అమల్లోకి వచ్చిన ఉత్తర్వులు

పెన్ పవర్ డెస్క్:ప్రజారోగ్య పరిరక్షణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 'అనలాగ్' (కృత్రిమ) పన్నీర్‌పై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిషేధం ఏడాది పాటు అమల్లో ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పన్నీర్ పేరిట విక్రయిస్తున్న నాణ్యత లేని, కల్తీ ఉత్పత్తుల

- మిగతా 2లో



# కలెక్టర్లకు సీఎం చంద్రబాబు డెడ్‌లైన్లు.. ప్రతి శాఖకు స్పష్టమైన లక్ష్యాలు

రాష్ట్రంలో పాలనను గాడిన పెట్టే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగానికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రెండు రోజుల పాటు నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ప్రతి శాఖకు నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశిస్తూ, వాటిని పూర్తి చేయడానికి కచ్చితమైన గడువును ఖరారు చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం నుంచి అభివృద్ధి పనుల వరకు ప్రతి అంశంలోనూ వేగం పెంచాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన భూ వివాదాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. దీర్ఘకాలిక భూ సమస్యలను 2027 మార్చి నాటికి పూర్తిగా పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సెక్షన్-22ఏ దరఖాస్తులను 2026 అక్టోబర్ నాటికి క్లియర్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గృహ నిర్మాణం రంగంలో భాగంగా, 2027 మార్చి నాటికి 5.32 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే అప్పగించాలని స్పష్టం చేశారు.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. 2028 డిసెంబర్ నాటికి ప్రతి గ్రామీణ ఇంటికీ కుళాయి కనెక్షన్ అందించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను యుద్ధప్రాతిపదికన కల్పించాలని సూచించారు. తాగునీటి సరఫరాకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, జలవనరులను పునరుద్ధరించాలని జలవనరుల శాఖకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్య, ఉపాధి రంగాలపై ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. 2027 నాటికి రాష్ట్రంలో నూరు శాతం అక్షరాస్యత సాధించాలని, 50 లక్షల మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సులలో శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. పరిశ్రమలను ప్రోత్సహించడం, 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడం, ఎంఎస్ఎంఈ పార్కులలో మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని సూచించారు. ఇంధన రంగంలో భాగంగా 9 లక్షల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ లక్ష్యాలన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన పాలన అందించాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఎడిటర్ వ్యూ

# మాధవ్ మాట వింటారా? అందరూ సీతయ్యలేగా?

ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ కు స్థానిక సంస్థల ఎన్నికలు సవాల్ గా మారనున్నాయి. అన్ని రకాల వత్తిడిలు ఆయన ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఒకవైపు రాష్ట్రంలో కూటమిలోని మిత్ర పక్షాలతో సమన్వయం చేసుకుని వెళ్లడం, మరొకవైపు సొంత పార్టీ నేతలను సంతృప్తిపర్చడం మాధవుడికి ఛాలెంజ్ అని చెప్పాలి. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయిన తర్వాత జరిగే తొలి ఎన్నికలు కావడంతో ఆయన తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. మరొకవైపు కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ ఎదగలేదు. అలాగే పొత్తు లేకుండా గెలిచే సీన్ లేదు. ఆ సంగతి తెలిసినా కేంద్ర నాయకత్వం దృష్టిలో ఈ ఎన్నికల ఫలితాలు తన నాయకత్వం సామర్థ్యంపై ప్రభావం చూపుతాయన్న ఆందోళనలో మాధవ్ ఉన్నారని అంటున్నారు. నేతలు మాధవ్ కు సహకరించే విషయంలో కూడా తక్కువేనని చెప్పాలి.

**పార్టీ బలోపేతానికి...**

ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ఎక్కువ స్థానాలపై పట్టు సాధించడమే బీజేపీ ప్రధాన వ్యూహంగా ఉంది. బీజేపీ రాష్ట్రంలో నాలుగు జోన్లుగా విభజన చేసి ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకుంది. ఎన్నికల నిర్వహణ, వ్యూహ రచన కోసం రాష్ట్రాన్ని ఉత్తరాంధ్ర, గోదావరి, కోస్తాంధ్ర, రాయలసీమనాలుగు జోన్లుగా విభజించి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ స్ట్రాటజీ ప్రకారం సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. విశాఖ, రాజమండ్రి, తిరుపతి, గుంటూరు వంటి ప్రధాన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు మరియు జెడ్పీ స్థానాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఢిల్లీ అధిష్టానం రాష్ట్ర నేతలకు దిశానిర్దేశం చేసింది.

**సీనియర్ నేతలను...**

కూటమి ధర్మం పాటిస్తూనే, పార్టీకి పట్టున్న ప్రాంతాల్లో ఎక్కువ స్థానాల్లో పోటీ చేసేలా సీట్ల సర్దుబాటుపై జనసేన, టీడీపీలపై బీజేపీ ఒత్తిడి పెంచుతోంది.శక్తి కేంద్రాలు, మ్యానిఫెస్టో ప్రచారం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా రాష్ట్రంలో పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేస్తున్నారు. మరొకవైపు పార్టీలో నేతలందరూ సీనియర్లు. వారు ఎవరి మాట వినరు. దాదాపు అందరూ సీతయ్యలే. అందుకే నాయకులను సమన్వయం చేసుకుని ప్రజల వద్దకు వెళుతూ పార్టీని బలోపేతం చేయాలంటే ఒక్క అధ్యక్షుడి వల్ల కాదు. సమిష్టిగానే పార్టీ ఎదుగుదల, విజయం సాధ్యమవుతుంది. కానీ ఓటమి మాత్రం మాధవ్ ఖాతాలో పడే అవకాశముంది. అందుకే మాధవ్ లో అలజడి మొదలయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుకున్న స్థానాలను సాధించడంతో పాటు గెలిపించుకోవడం కూడా అతి పెద్ద సమస్య మాధవ్ ముందుంది. మరి దీనిని ఎలా అధిగమిస్తారన్నది చూడాలి.

# మూసీ ప్రాజెక్టుకు ఎన్జీటీలో ఎదురుదెబ్బ.. తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ రిటైర్డ్ ఇంజినీర్లు చెన్నైలోని 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్' (ఎన్జీటీ) దక్షిణాది బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ అప్పీల్‌పై విచారణ చేపట్టిన ట్రిబ్యునల్ తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.మూసీ ప్రక్షాళన పనులకు సంబంధించి పర్యావరణ నిబంధనలు, అనుమతుల్లో లోపాలు ఉన్నాయని పిటిషనర్లు ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతం మొత్తం 55 కిలోమీటర్లు ఉంటే.. కేవలం 20 కిలోమీటర్ల మేర మాత్రమే అధ్యయనం చేశారని పేర్కొన్నారు. ఇదే ప్రాంతంలో మృగవాణి జాతీయ పార్కు కూడా ఉందని తెలిపారు.ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ పరిసరాల్లో భారీ నిర్మాణాలు చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంపైనా రిటైర్డ్ ఇంజినీర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. వాణిజ్య సముదాయాల ఏర్పాటుపైనా అభ్యంతరాలు లేవనెత్తారు. ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై పడే ప్రభావాన్ని సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పిటిషనర్లు వాదించారు.పిటిషన్‌ను పరిశీలించిన ఎన్జీటీ.. ప్రతివాదిగా ఉన్న తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. పర్యావరణ అనుమతుల జారీ, ప్రాజెక్టు అమలుకు సంబంధించిన వివరాలను ట్రిబ్యునల్‌కు సమర్పించాలని ఆదేశించింది. ఈ అంశంపై ప్రభుత్వం తన వాదనను కూడా వెల్లడించాల్సి ఉంది.

మూసీ ప్రాజెక్టుపై గతంలోనూ ఎన్జీటీలో న్యాయపరమైన వివాదం కొనసాగింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఎన్జీటీ కొట్టివేసింది. ఇప్పుడు మరో పిటిషన్ దాఖలు కావడంతో ఈ వ్యవహారం మళ్లీ చర్చనీయాంశంగా మారింది.

రిటైర్డ్ ఇంజినీర్లు దాఖలు చేసిన అప్పీల్‌పై తదుపరి విచారణను ఎన్జీటీ అక్టోబర్ 16కు వాయిదా వేసింది. ఆ విచారణలో పిటిషనర్లు లేవనెత్తిన పర్యావరణ అభ్యంతరాలు, రాష్ట్ర ప్రభుత్వం సమర్పించే వివరణలు కీలకం కానున్నాయి. ఇప్పటికే మూసీ ప్రక్షాళనను ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఎన్జీటీలో తాజా పరిణామం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.

# తెలంగాణలో అనలాగ్ పనీర్‌పై నిషేధం

- మొదటి పేజి తరువాయి

వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతున్న నేపథ్యంలో ఈ కఠిన చర్యలు చేపట్టింది.పన్నీర్ పేరుతో చలామణి అవుతున్న డైరీయేతర, కృత్రిమ ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకింగ్, నిల్వ, రవాణా, పంపిణీ మరియు విక్రయాలపై ఈ నిషేధం వర్తిస్తుంది. ఈ మేరకు రాష్ట్ర ఆహార భద్రతా విభాగం (టీజీ సేఫ్) ఉత్తర్వులు జారీ చేసింది. 2026 సెప్టెంబర్ 10వ తేదీ నుంచి ఈ ఆదేశాలు రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే అమల్లోకి వచ్చాయి.ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006లోని సెక్షన్ 30(2)(ఛ) ప్రకారం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ఉత్తర్వులతో రాష్ట్రంలో కల్తీ పన్నీర్ తయారీ, విక్రయాలకు అడ్డుకట్ట పడనుంది.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సముద్ర భద్రత కీలకం

- మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం ప్రపంచ జనాభాలో 50 శాతం, ప్రపంచ జీడీపీలో 40 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో 25 శాతానికి పైగా వాటాను బ్రిక్స్ దేశాలు కలిగి ఉన్నాయని వివరించారు. ప్రపంచ జీడీపీ సుమారు 2.5 రెట్లు వృద్ధి చెందగా, బ్రిక్స్ దేశాల ఉమ్మడి జీడీపీ ఏకంగా 4.5 రెట్లు పెరిగిందని, ఇది ప్రపంచ సగటు వృద్ధి కన్నా దాదాపు రెట్టింపు అని వెల్లడించారు.బ్రిక్స్ దేశాలు సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రాలుగా మారుతున్నాయని ప్రధాని ప్రశంసించారు. ఈ ఆర్థిక శక్తిని ప్రపంచానికి మేలు చేకూర్చే ఆచరణాత్మక పరిష్కారాలుగా మలచాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం బ్రిక్స్ సభ్య దేశాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య భాగస్వామ్యాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు నిర్వహించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్‌లలో ఇదే అతిపెద్దదని, దీనికి భారత్ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు.

# శాంతిభద్రతలే లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

విస్తృత ప్రచారం కల్పించాలని, విశాఖపట్నం, తిరుపతి, అమరావతి నగరాల్లో డీ-అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండటంపై ఆవేదన వ్యక్తం చేసిన సీఎం, ప్రతి ప్రమాదాన్ని క్షుణ్ణంగా ఆడిట్ చేసి, అందుకు గల కారణాలను విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు.గత రెండేళ్లలో రాష్ట్రంలో నేరాలు 14 శాతం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 29.2 శాతం తగ్గాయని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం శిక్షల ఖరారు రేటు (కన్విక్షన్ రేటు) 47 శాతంగా ఉందని, దీనిని మరింత పెంచాలని సూచించారు. నేరం జరిగిన 30 నిమిషాల్లోపే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవాలని, కేసుల సత్వర పరిష్కారానికి 'వన్ కోర్టు-వన్ కానిస్టేబుల్' విధానాన్ని పరిశీలించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తు కోసం బ్యాంక్ స్టేట్‌మెంట్ అవసరం లేదు

ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. 'నేతన్న భరోసా' పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియలో అత్యంత కీలకమైన నిబంధన నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇకపై పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంక్ ఖాతా  సమర్పించాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు.

బ్యాంక్ స్టేట్‌మెంట్‌కు ప్రత్యామ్నాయంగా సంబంధిత మాస్టర్ వీవర్ (సొసైటీ/యజమాని) ఇచ్చే ధ్రువీకరణ పత్రంతో పాటు వేతన వివరాల పత్రాన్ని అందిస్తే సరిపోతుందని మంత్రి స్పష్టం చేశారు. బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ల సేకరణలో అర్హులైన చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులను గమనించి ప్రభుత్వం ఈ సులభతర నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ తప్పకుండా పింఛన్లు మంజూరు చేస్తామని, నేతన్నల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందోనని అన్నారు.

# ఢిల్లీ నుంచి అగ్రదేశాలకు పుతిన్ సవాల్.. 'బ్రిక్స్' బలమెంతో చెప్పిన రష్యా అధ్యక్షుడు!

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా 40 శాతానికి పైగా ఉందని చెప్పారు. జీ7 దేశాల వాటా 29 శాతమేనని తెలిపారు. న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన 'బ్రిక్స్ బిజినెస్ ఫోరం'లో పుతిన్ మాట్లాడారు. గత ఐదేళ్ల గణాంకాలను ఆయన ప్రస్తావించారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో సగానికి పైగా బ్రిక్స్ దేశాల నుంచే వచ్చిందన్నారు. అదే సమయంలో జీ7 దేశాల వాటా 18 శాతంగా ఉందని చెప్పారు.బ్రిక్స్ ఎదుగుదలను పాశ్చాత్య దేశాలు గమనిస్తున్నాయని పుతిన్ అన్నారు. తమ పోటీ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు అవి ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. ఈ పోటీ కొన్ని సందర్భాల్లో అసహ్యకర స్థాయికి చేరుతోందని వ్యాఖ్యానించారు.బ్రిక్స్ దేశాల కోసం కొత్త పెట్టుబడి వేదికను ఏర్పాటు చేయాలని పుతిన్ ప్రతిపాదించారు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా దీనిని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు సమీకరించేందుకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు.

బ్రిక్స్ దేశాలకు భారీ దేశీయ మార్కెట్లు ఉన్నాయని పుతిన్ తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం లోతైన మార్పులు జరుగుతున్నాయని చెప్పారు. కొత్త వృద్ధి కేంద్రాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.రష్యాపై 30 వేలకు పైగా ఆంక్షలు ఉన్నాయని పుతిన్ వెల్లడించారు. ప్రపంచం మార్పుల దశలో ఉందని చెప్పారు. ఈ మార్పులు మానవాళి భవిష్యత్తుకు అవసరమని పేర్కొన్నారు.

# మార్చి నాటికి బ్యారియర్లు లేని టోల్‌బూత్‌లు: గడ్కరీ

- మొదటి పేజి తరువాయి

అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. ఈ మేరకు ముబయిలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026లో ఆయన మాట్లాడారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుందన్నారు.టోల్‌బూత్‌ల వద్ద ఒకప్పుడు సగటున 12 నిమిషాలు వేచి ఉండాల్సి వచ్చేదని గడ్కరీ అన్నారు. కొన్ని సందర్భాల్లో 30 నిమిషాలు కూడా పట్టేదన్నారు. ఫాస్టాగ్  ) కారణంగా ఈ సమయం 80-90 శాతం తగ్గిందని తెలిపారు. బ్యారియర్లు లేని టోల్‌బూత్‌ల వల్ల ఆ సమయం ఇంకా తగ్గుముఖం పడుతుందని మంత్రి వివరించారు. దీనివల్ల సమయం ఆదా కావడంతో పాటు ఏటా రూ. 10వేల కోట్లు ఆదాయం అదనంగా ప్రభుత్వానికి సమకూరుతుందన్నారు. వార్షికంగా సుమారు రూ. 5,250 కోట్ల మేర ఇంధనం కూడా ఆదా అవుతుందని చెప్పారు.బ్యారియర్లు లేని టోల్‌బూత్‌లకు సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కొనసాగుతోందని గడ్కరీ తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 70 శాతం టోల్‌బూత్‌ల వద్ద అడ్డంకులు తొలగనున్నాయని తెలిపారు. వచ్చే ఏడాది మార్చికల్లా నూరు శాతం పూర్తవుతుందన్నారు. ప్రతిపాదిత విధానంలో మానవ ప్రమేయం లేకుండానే టోల్ వసూలు సాధ్యం కానుందని చెప్పారు. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ూాచీూ=) సాంకేతికతను ఖీూుఖ్రుస్త్ర ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్‌తో అనుసంధానించడం ద్వారా టోల్ చెల్లించడానికి వాహనం ఆగకుండానే ఫీజు వసూలు పూర్తవుతుందని వివరించారు.

# పూర్తి పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించాం.. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించు జగన్

- మొదటి పేజి తరువాయి

డీఎస్సీ, ఏపీపీఎస్సీ నిర్వహణకు ఉన్న ప్రాథమిక వ్యత్యాసం కూడా తెలీని వ్యక్తి జగన్ అని కేశినేని చిన్ని ఎద్దేవా చేశారు. స్పోర్ట్స్ కోటాలో ప్రత్యేకంగా పరీక్షలు ఉండవని, ఆ కేటాయింపులు నేరుగా సర్టిఫికెట్ల ఆధారంగా, మెరిట్ ప్రకారం జరుగుతాయని తెలిసినా వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న రామకృష్ణ అనే వ్యక్తికి డీఎస్సీలో ఉద్యోగం వస్తే, ఆయనకు రానట్లు సాక్షి పత్రికలో అబద్ధాలు రాశారని, ఆ బాధితుడు రామకృష్ణ స్వయంగా ఇక్కడే సజీవ సాక్ష్యంగా ఉన్నారని మీడియా ముందు ప్రదర్శించారు. ఐదేళ్ల పాలనలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని జగన్, తొమ్మిది నెలలుగా కుంభకర్ణుడిలా నిద్రపోయి ఇప్పుడు గ్లోబల్ ప్రచారంతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్య కేసులో గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించడం, కోడికత్తి డ్రామాలు ఆడటం జగన్‌కు అలవాటేనని ఎంపీ ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో

ఏపీపీఎస్సీ, గ్రూప్-1 నియామకాలలో జరిగిన భారీ అవకతవకలపై ప్రస్తుతం కోర్టు ఆదేశాల మేరకు విచారణ జరుగుతోందని తెలిపారు. ఆ అక్రమాల నివేదిక బయటకు వచ్చి తమ తప్పులు బయటపడతాయనే భయంతోనే డీఎస్సీపై వైసీపీ నేతలు బురద జల్లుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన సమాచారం తప్పని నిరూపించే దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని జగన్‌కు సవాల్ విసిరారు. ఇటువంటి దిగజారుడు రాజకీయాలు చేస్తే వచ్చే ఎన్నికల్లో జగన్ కనీసం ఎమ్మెల్యేగా కూడా గెలవలేరని జోస్యం చెప్పారు.

# ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు

## హైదరాబాద్‌లో 13 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్‌లో వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో నగర ట్రాఫిక్ పోలీసులు కీలక ప్రకటన విడుదల చేశారు. ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఈ నెల 12 నుంచి 24వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు వెల్లడించారు. ఈ 13 రోజుల పాటు రోజూ ఉదయం 11 గంటల నుంచి భక్తుల రద్దీని బట్టి రాత్రి వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని స్పష్టం చేశారు.

**ప్రధాన మళ్లింపులు ఇవే:**

పోలీసులు ప్రకటన ప్రకారం, పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి బడా గణేష్ వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ మీదుగా మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ నుంచి ఐమ్యాక్స్ వైపు వెళ్లే వాహనాలు సచివాలయం ఎక్స్ రోడ్ మీదుగా ప్రయాణించాల్సి ఉంటుంది. అదేవిధంగా, నెక్లెస్ రోటరీ నుంచి మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను సచివాలయం జంక్షన్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్ మీదుగా అనుమతిస్తారు. నిరంకారి నుంచి ఖైరతాబాద్ రైల్వే గేట్ వైపు వచ్చే వాహనాలను పాత సైఫాబాద్ పీఎస్ జంక్షన్ మీదుగా మళ్లిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**భక్తులకు పార్కింగ్ సౌకర్యాలు:**

గణపతి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలను కేటాయించారు. రేస్ కోర్స్ రోడ్, ఎన్టీఆర్ ఘాట్, ఐమ్యాక్స్ సమీపంలోని హెచ్‌ఎండీఏ పార్కింగ్ స్థలం, ఐమ్యాక్స్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో వాహనాలను పార్క్ చేసుకోవచ్చు. ఖైరతాబాద్ జంక్షన్ నుంచి వచ్చే భక్తుల కోసం విశ్వేశ్వరయ్య భవన్‌లో పార్కింగ్ ఏర్పాటు చేశారు. వాహనదారులు రద్దీగా ఉండే మార్గాలకు బదులుగా ప్రత్యామ్నాయ రహదారులను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. అత్యవసర సహాయం కోసం 90102 03626 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ఏపీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. రెండు డీఏలు విడుదల

- మొదటి పేజి తరువాయి

ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన డీఏలను సెప్టెంబరు నెల జీతంతో కలిపి చెల్లించాలని ఆదేశించింది. 2025 జనవరి 1 నుంచి 1.82 శాతం డీఏ అమల్లోకి రానుంది. దీనికి సంబంధించిన 20 నెలల బకాయిలను 2028లో నాలుగు విడతల్లో చెల్లించనున్నారు. జనవరి, మార్చి, మే, జులై నెలల్లో బకాయిలు జమ చేయనున్నారు.అలాగే 2024 జులై 1 నుంచి 2.73 శాతం డీఏ చెల్లించనున్నారు. దీనికి సంబంధించిన 26 నెలల బకాయిలను 2027లో నాలుగు విడతల్లో అందించనున్నారు. ఏప్రిల్, జూన్, ఆగస్టు, అక్టోబరు నెలల్లో బకాయిలు చెల్లించనున్నారు.

పింఛనుదారులకు కూడా ఇదే విధానంలో డీఏ బకాయిలను

చెల్లించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో ఉద్యోగులు, పింఛనుదారులకు సెప్టెంబరు జీతంతోనే పెరిగిన డీఏ ప్రయోజనం అందనుంది.

# అల్పపీడన ప్రభావంతో ఏపీలో వర్షాలు.. అప్రమత్తమైన ప్రభుత్వం

- మొదటి పేజి తరువాయి

మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని, ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు సురక్షితంగా తీరానికి చేరుకోవాలని హోం మంత్రి సూచించారు. అత్యవసర సహాయం కోసం 112, 1070, 1800 425 0101 నంబర్లను సంప్రదించాలని ప్రభుత్వం తెలిపింది.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### -వైకాపా శ్రేణులకు బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు

### -కేడర్‌ను సమన్వయం చేసి మండలాల వారీగా పార్టీ కార్యక్రమాల వేగవంతం







**కందుకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 11:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి విజయం సాధించాలని కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు. కందుకూరులోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ కేడర్‌ను సమాయత్తం చేసి, పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లడమే సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలు, విధానాలను పార్టీ శ్రేణులకు ఇప్పటికే స్పష్టంగా తెలియజేశామని, ఇకపై నియోజకవర్గంలో మండలాల వారీగా పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని, మున్సిపాలిటీ, మండలాలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీల్లో పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కందుకూరు నియోజకవర్గంలోని అన్ని స్థానిక సంస్థల విజయాలను కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.

**కూటమి వేధింపులకు భయపడేది లేదు...**

టీడీపీ కూటమి ప్రభుత్వంపై బుర్రా మధుసూదన్ యాదవ్ తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు పాలన అంటేనే కుట్రలు, కుతంత్రాలకు తెరలేపడం అని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి అధికార బలం, పోలీసుల బలప్రయోగంతో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్టీ నాయకత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల సమయంలో లేనిపోని అడ్డంకులు సృష్టించే అవకాశం ఉందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజల్లో వైఎస్సార్‌సీపీపై ఉన్న ఆదరణను తగ్గించలేరని అన్నారు.

**ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం...**

ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలతో ప్రజలను మోసం చేశారని బుర్రా మధుసూదన్ యాదవ్ ఆరోపించారు. ప్రస్తుతం సాగునీరు, తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కనపెట్టి రాజకీయ విమర్శలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రతి కార్యకర్తకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని, కేసులు, అక్రమ అరెస్టులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

**నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులు...**

నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మరింత పటిష్టం చేసేందుకు మండలాల వారీగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులకు బుర్రా మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా ఐడీ కార్డులను అందజేశారు. మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలకు కూడా గుర్తింపు కార్డులు అందజేసే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశానికి ముందుగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి బుర్రా మధుసూదన్ యాదవ్, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షుడు ఈదర రమేష్, వలేటివారిపాలెం మండల అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల అధ్యక్షుడు నోటి వెంకటేశ్వరరెడ్డి, ఉలవపాడు మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకట రాజా, గణేశం గంగిరెడ్డి, అప్పనబోయిన రాజేష్, ముప్పవరపు కిషోర్, బద్దిపూడి జయరావు, ఉప్పుటూరి నాగేశ్వరరావు వంకాయలపాటి వెంకటేశ్వర్లు మద్దసాని నవీన్ కృష్ణ, బిల్లా రమణయ్య, పులి రమేష్, యడ్ల మాధవరెడ్డి, తల్లపనేని గోపి, వివిధ విభాగాల అధ్యక్షులు, రావులకొల్లు బ్రహ్మానందం, గుత్తా గోపి, చంద్రమౌళి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# పింఛన్ దరఖాస్తుదారులను వేధింపులకు గురి చేయవద్దు

### – ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హెచ్చరిక

### – దళారుల మాటలు నమ్మవద్దు.. అర్హతే ప్రామాణికం





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారిని సర్టిఫికేట్ల సాకులు చూపించి వెనక్కు పంపించొద్దని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు సంబంధిత సిబ్బందిని హెచ్చరించారు. దరఖాస్తుదారులకు అవసరమైన సర్టిఫికెట్లు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులను స్వర్ణ వార్డు, స్వర్ణ సచివాలయాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం ఒంగోలు నగరం, ఒంగోలు రూరల్, కొత్తపట్నం మండలాలకు చెందిన స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్లతో ఒంగోలులోని అంబేద్కర్ భవన్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ పింఛన్లకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 16 వరకు అవకాశం ఉందని, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అవసరమైతే రాత్రి వేళల్లో కూడా పనిచేయాలని సూచించారు. తక్కువగా పనిచేద్దాం, ఇంటికి వెళదాం అనే ఆలోచనను పక్కన పెట్టాలన్నారు. సీరియస్ గా తీసుకొని సిన్సియర్ గా పనిచేయాలని సూచించారు. పింఛన్ల దరఖాస్తు కోసం వచ్చే వారిని తిప్పుకోవద్దని, తిప్పుకుంటే ఇబ్బందులు పడతారని ఎమ్మెల్యే హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బీ ఎల్ ఓ లు మహేష్, వాణి, మాధవరావులపై దామచర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండేవారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పింఛన్ల మంజూరు కొరకు ఎవరైనా నగదు ఖర్చవుతుందని చెప్పే దళారుల మాటలు అసలు నమ్మొద్దని, సచివాలయం ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకున్న అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరు అవుతుందని, అలా ఎవరైనా దరఖాస్తుదారులను మభ్యపెడితే తన దృష్టికి తీసుకుని వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే దామచర్ల స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకట కృష్ణయ్య, మెప్మా ఇంచార్జి ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ, తహశీల్దార్లు, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, సూపర్ బజార్ చైర్మెన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# వారానికి అయిదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలి

### వారానికి అయిదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలి

### – యుఎఫ్ బియు కన్వీనర్ రాజీవ్ రతన్ దేవ్





**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

వారానికి అయిదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బ్యాంక్ ఉద్యోగులు దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టారు. దేశవ్యాప్తంగా 8 లక్షల మంది బ్యాంక్ ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటున్నట్లు యుఎఫ్ బియు కన్వీనర్ రతన్ దేవ్ తెలిపారు. ఒంగోలులో అన్ని యూనియన్ బ్యాంక్ అధికారులు, సిబ్బంది సుమారు 800 మంది ఈ సమ్మెలో పాల్గొన్నారన్నారు. పి.ఎల్.ఐ. స్కీంను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ బ్యాంకుల లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకుంటే సెప్టెంబర్ 11 జరిగే అఖిల భారత సమ్మెను విజయవంతం చేయడం ద్వారా బ్యాంక్ ఉద్యోగుల ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. కెనరా బ్యాంక్ యూనియన్ నాయకులు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే డిజిటలైజేషన్ అయిన మొట్టమొదటి దేశం భారతదేశం అని, 50 వేల కోట్లు లాభం ఆర్జించి పెట్టిందన్నారు. నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. పి.ఎల్.ఐ. వివక్షతను నిర్మూలించాలని కోరారు. ఎస్.బి.ఐ. ఆఫీసర్స్ యూనియన్ నాయకులు వి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికే ఎల్.ఐ.సి., కొన్ని ప్రభుత్వరంగ సంస్థల్లో 5 రోజుల పని విధానం కొనసాగుతుందని, తాము కొత్త డిమాండ్ను ఏమి కోరటంలేదన్నారు. గతంలో నిర్మలా సీతారామన్ తమకు 5 రోజుల పనివిధానాన్ని అమలుచేస్తామన్న విషయాన్ని గుర్తుచేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్.డి.ఎ. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నిటిని అన్ని బ్యాంక్లు ప్రజల్లోకి తీసుకెళుతున్నాయని, దేశానికి ఏ విధంగా సైనికులు రక్షణగా ఉన్నారో, భారతదేశ ఆర్థిక వ్యవస్థ బ్యాంకింగ్ సిబ్బంది సైనికుల్ల పనిచేస్తున్నారన్నారు. 10 లక్షల మంది ఉన్న బ్యాంక్ ఉద్యోగులు ప్రస్తుతం 7 లక్షల 50 వేలకు చేరారని, పనిభారం మొత్తం వీరిమీదే పడిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని 5 రోజుల పనివిధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్, ఎస్.బి.ఐ, ఇండియన్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు రఘువర్మ, వెంకటరెడ్డి, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు. వీరు చేస్తున్న సమ్మె సిఐటియు, ఎ.ఐ.టియు.సి. మద్దతు తెలిపారు. నిన్నటి విజయం మాదే, రేపటి విజయం మాదే అంటూ నినాదాలు చేశారు. నల్లదుస్తులు ధరించి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. శ్రీనివాస్, సుబ్బారావు, ఉమాశంకర్, రవి ప్రకాష్, బ్రహ్మ నాయుడు, కిశోర్ రెడ్డి, ఎస్ కే హాసన్, ఎల్ఐసి, ఏఐటీయూసీ,సిఐటియు నాయకులు పాల్గొన్నారు.




# చెత్త నిర్మూలనలో ఒంగోలు నగరపాలక సంస్థ 'గ్రీన్ గోల్డ్' రికార్డు..

### – ప్రకాశం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం –కలెక్టర్ పి. రాజా బాబు ప్రెజెంటేషన్‌పై సీఎం చంద్రబాబు ప్రశంసల వర్షం






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

విజయవాడలో శుక్రవారం నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ప్రకాశం జిల్లా ప్రతిపాదించిన వ్యర్థాల నిర్వహణ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో వినూత్నంగా అమలు చేస్తున్న "వేస్ట్ టు వెల్త్ – సర్క్యులర్ ఎకానమీ ప్రాజెక్టులోని ప్రతి దశను ప్రకాశం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ పి. రాజా బాబు ఐఏఎస్ సమగ్రంగా వివరించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక సంస్థలకు రాబడి సమకూర్చే దిశగా ప్రకాశం జిల్లా యంత్రాంగం సాధించిన ఈ విజయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించడమే కాకుండా, ఇతర జిల్లాలకు ఇదొక మార్గదర్శకమని కొనియాడారు. ?ఈ సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ప్రతిరోజూ ఉత్పత్తవుతున్న 125 టన్నుల వ్యర్థాల పూర్తి వివరాలను వెల్లడించారు. అందులో 87.5 టన్నుల తడి చెత్త, 25 టన్నుల పొడి చెత్త, 3.75 టన్నుల ప్రమాదకర వ్యర్థాలు, 8.75 టన్నుల ఇనర్ట్ వ్యర్థాలు ఉంటాయి. డంపింగ్ యార్డ్ పై భారాన్ని తగ్గించేందుకు గాను బల్క్ వేస్ట్ జనరేటర్ల నుండి రోజుకు 3 టన్నులు, రైతు బజార్లు, కొత్త కూరగాయల మార్కెట్ నుండి 8 టన్నులు, ఇళ్ల నుండి 76.5 టన్నులు, వాణిజ్య సముదాయాల నుండి 6 టన్నుల చొప్పున చెత్తను మూలం వద్దే వర్గీకరించి సేకరిస్తున్నామన్నారు. అలాగే, గతంలో కొండలా పేరుకుపోయిన 'లేగసీ వేస్ట్' నిర్మూలనలోనూ అసాధారణ పురోగతి సాధించి, జూన్ 2025 నుండి ఇప్పటివరకు సుమారు 1,85,691 మెట్రిక్ టన్నుల చెత్తను విజయవంతంగా క్లియర్ చేశామని, ప్రస్తుతం 1,37,090.5 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. ?సేకరించిన తడి చెత్తను రవాణా చేసి కంపోస్ట్ యార్డులో క్రషింగ్ ద్వారా బెడ్‌లుగా తయారు చేసిన తర్వాత, బయోవైజర్డ్ అనే మైక్రోబయల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎంజైమ్‌లు, ఎస్సెన్షియల్ ఆయిల్స్ మరియు అవసరమైన పోషకాలతో కూడిన ఒక కిలో మైక్రోబ్స్ పౌడర్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి 8 గంటలు ఉంచడం ద్వారా జీవం పోసుకునే ఈ సూక్ష్మజీవులు తడి చెత్తను వేగంగా తినివేసి, పోషకాలతో కూడిన కంపోస్ట్‌గా మారుస్తాయని పేర్కొన్నారు. రూ. 12,800 విలువైన ఒక కేజీ పౌడర్‌తో 40 టన్నుల తడి చెత్తను ప్రాసెస్ చేసి 25 నుండి 28 టన్నుల నాణ్యమైన కంపోస్ట్‌ను తయారు చేయవచ్చని, ఇది దుర్వాసన, ఈగల బెడదను పూర్తిగా నివారిస్తుందని వివరించారు. ?ఈ విధంగా తయారుచేసిన ఆర్గానిక్ కంపోస్ట్‌ను ఒంగోలు నగరపాలక సంస్థ తరఫున గ్రీన్ గోల్డ్ అనే పేరుతో బ్రాండింగ్ చేశామని తెలిపారు. కిలో రూ. 10 చొప్పున విక్రయించడం ద్వారా నెలకు రూ. 2.5 లక్షల నుండి రూ. 2.8 లక్షల వరకు ఆదాయం రాబడుతున్నామని పేర్కొన్నారు. ఈ ఎరువు నాణ్యతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ బయో ఫెర్టిలైజర్ అండ్ ఆర్గానిక్ ఫెర్టిలైజర్ క్వాలిటీ కంట్రోల్ లాబొరేటరీ (నెల్లూరు) తో పాటు, కేంద్ర ప్రభుత్వ అగ్మార్క్ ఆమోదం పొందిన మహారాష్ట్రలోని 'నిఖిల్ అనలిటికల్ అండ్ రీసెర్చ్' సంస్థలు క్షుణ్ణంగా పరీక్షించి ధృవీకరించాయన్నారు. ప్రస్తుతం ఈ 'గ్రీన్ గోల్డ్' ఎరువును పైలట్ ప్రాజెక్ట్‌గా నగరంలోని పార్కులు, రోడ్డు డివైడర్లు, టెర్రస్ గార్డెనింగ్, సేంద్రీయ వ్యవసాయంలో పునర్వినియోగిస్తూ, చెత్త నుండి సంపద సృష్టిస్తూ విజయవంతంగా 'సర్క్యులర్ ఎకానమీ'ని అమలు చేస్తున్నామని కలెక్టర్ సభకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏవి కూడా ప్రెసెంట్ చేశారు.

# గణేష్ మండపాలకు 9 రోజులు ఉచిత విద్యుత్

**సెప్టెంబర్ 14 నుంచి 22 వరకు ఉచిత సరఫరా.**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ వెల్లడి.**

**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) సెప్టెంబర్ 11:**



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్రంలోని అధీకృత గణేష్ మండపాలకు 9 రోజుల పాటు ఉచిత తాత్కాలిక విద్యుత్ సరఫరా అందించనున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. సెప్టెంబర్ 14వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఈ ఉచిత విద్యుత్ సదుపాయం అందుబాటులో ఉంటుందని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?ఈ ప్రత్యేక వెసులుబాటు కింద గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే మండపాలకు 3 కిలోవాట్ల వరకు, పట్టణ ప్రాంతాల్లోని మండపాలకు 5 కిలోవాట్ల వరకు ఉచిత తాత్కాలిక విద్యుత్‌ను సమకూరుస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అధికారిక అనుమతి పొందిన గణేష్ మండపాల నిర్వాహకులు ఇందుకు సంబంధించి అవసరమైన దరఖాస్తులను సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ?ఉత్సవాల సమయంలో ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మండపాల నిర్వాహకులు ముందస్తు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని మంత్రి హెచ్చరించారు. కనెక్షన్లు, వైరింగ్ పనుల విషయంలో నాణ్యమైన వైర్లను వాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు మండపాల నిర్వాహకులకు విద్యుత్ శాఖ అధికారులు పూర్తి సహకారం అందించాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.

## శ్రీ గాయత్రి ఈ-టెక్నో స్కూల్‌లో వైభవంగా ప్రీ గణేష్ చతుర్థి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 11:**
ఓ.వి. రోడ్‌లోని శ్రీ గాయత్రి ఈ-టెక్నో స్కూల్‌లో ప్రీ గణేష్ చతుర్థి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, నల్లమట్టితో స్వయంగా వినాయక విగ్రహాలను తయారు చేశారు.పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సహజసిద్ధమైన మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేయించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలను రూపొందించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామకృష్ణారావు మాట్లాడుతూ, వినాయక చతుర్థి మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముఖ్యమైన పండుగ అని తెలిపారు. విద్యార్థుల ఉత్సాహం, సృజనాత్మకతతో ప్రీ గణేష్ చతుర్థి వేడుకలు పాఠశాల ప్రాంగణంలో సందడి వాతావరణాన్ని నెలకొల్పాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**-అమ్మవారి దీక్షను స్వీకరించిన ఎమ్మెల్సీ**





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 11**
కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ భవానీ దీక్ష ను స్వీకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం, కందుకూరు నియోజకవర్గం శుభిక్షం గా ఉండాలని ఎమ్మెల్సి ఆకాంక్షించారు. ఎమ్మెల్సి వెంట వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు శిక్షణ కార్యక్రమం

**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్11**
మండల పరిధిలోని చింతల అగ్రహారం గ్రామం లో ని రైతు సేవా కేంద్రం లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ -ఆత్మ వారి ఆధ్వర్యంలో రెండవ రోజు రైతులకు శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎల్ నీనో ప్రభావిత నివారణ కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రైతులు పొలాలను కాళీ గా ఉంచకుండా అపరాలు, చిరుధాన్యాలు, నూనె గింజ పంటలు సాగు చేయాలనీ తెలిపారు. పంటల భీమా పథకం లో నమోదు అయినా ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు మరియు ఈకేవైయస్ చేసుకోవాలని తెలిపారు. డ్రిప్ ద్వారా మాత్రమే పంటలకు నీటి యాజమాన్యం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ రాజేంద్ర ప్రసాద్, ఏ పీ సి ఎన్ ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.




# శ్రీ సంస్కృతిలో ఘనంగా ముందస్తు వినాయక చవితి వేడుకలు

**-పర్యావరణహిత గణేశ్ విగ్రహాలతో విద్యార్థుల చైతన్యం -సహజ పదార్థాలతో విగ్రహాల తయారీ -ఇళ్లకు పంపిణీ**

**నాటకాలు, నృత్యాలు, స్కిట్లతో ఆకట్టుకున్న చిన్నారులు**

**కందుకూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 11**
కందుకూరులోని గుర్రం వారి పాలెంలో ఉన్న శ్రీ సంస్కృతి స్కూల్లో గణేశ్ చతుర్థి వేడుకలను పురస్కరించుకుని ముందస్తు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయం, సంస్కృతితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు మైదా పిండి, గోధుమ పిండి, మట్టి, ఆకులు తదితర సహజ పదార్థాలతో పర్యావరణహిత గణేశ్ విగ్రహాలను స్వయంగా తయారు చేశారని చెప్పారు. విద్యార్థులు తయారు చేసిన గణేశ్ విగ్రహాలను పాఠశాల పరిసర ప్రాంతాల్లోని ఇళ్లకు అందజేస్తూ.. పర్యావరణహిత విగ్రహాల ప్రాముఖ్యతను, వాటి వినియోగం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. చిన్న గణేశ్ విగ్రహాలను సైతం ఇళ్లకు అందజేసి పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించారు. మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో నిర్వహించిన గణేశ్ చతుర్థి ప్రీ-సెలబ్రేషన్స్‌లో విద్యార్థులు నాటకాలు, నృత్యాలు, స్కిట్లు, ప్రసంగాలతో సందడి చేశారు. గణేశ్ చతుర్థి విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభ, ఉత్సాహభరిత ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అదేవిధంగా పాఠశాలలో గణేశుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.




అనంతరం సంప్రదాయబద్ధంగా గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హరి, వైస్ ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది,



విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వేడుకలను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# విద్యారంగానికి రాధిక సేవలు అభినందనీయం

**- ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు**

**- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న రాధికను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే**





**ఒంగోలు టౌన్, పెన్ పవర్ సెప్టెంబర్ 11**
ఒంగోలులోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక సేవలను ప్రభుత్వం గుర్తించి అవార్డుతో సత్కరించిందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా ఎంపికై ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న రాధికకు పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చేసిన పని ఎక్కడకు పోదని, దానికి ప్రతిఫలం వస్తుందనేందుకు రాధిక నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు 36వేల కోట్ల రూపాయలు కేటాయించిందని, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆకాంక్షించారు. పీడీసీసీ బ్యాంకు పర్సన్ ఇంచార్జి డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ రాధిక రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా అవార్డు అందుకోవడం ఇక్కడి పూర్వ విద్యార్థిగా చాలా సంతోషంగా ఉందన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ నేర్పిస్తే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని, అందులో భాగంగా ప్రతిరోజూ కొంత సమయం క్రమశిక్షణ నేర్పించేందుకు కేటాయించాలని సూచించారు. రాధిక దంపతులను ఎమ్మెల్యే దామచర్ల సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి కిషోర్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో సూపర్ బజార్ చైర్మెన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, ఒంగోలు టీడీపీ నగర అధ్యక్షుడు బండారు మదన్, మాజీ కార్పొరేటర్లు శాండిల్య, శైలజ, గురవయ్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల దాహం తీర్చేందుకు పూర్వ విద్యార్థుల చేయూత!

**-ఆర్ఓ వాటర్ ప్లాంట్ మరమ్మతులకు రూ.21,500 ఆర్థిక సాయం**

**-దశాబ్దాలు గడిచినా పాఠశాలపై మమకారం -నేటి విద్యార్థులపై వాత్సల్యం**



**కందుకూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 11**
చదువుకున్న పాఠశాలపై మమకారం, ప్రస్తుత విద్యార్థుల పట్ల బాధ్యతను చాటుకుంటూ కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1973--74 విద్యాసంవత్సర పూర్వ విద్యార్థులు ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాఠశాలలో విద్యార్థుల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ సాంకేతిక లోపంతో గత కొన్ని రోజులుగా పనిచేయకపోవడంతో, పూర్వ విద్యార్థులు స్పందించి మరమ్మతులకు రూ.21,500 ఆర్థిక సహాయం అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఆర్ఓ ప్లాంట్ పనిచేయడం లేదనే విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తమ వంతు సహాయంగా రూ.21,500 అందించడంతో పాటు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుల (పీడీ) ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆర్ఓ ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టారు.మరమ్మతులు పూర్తవడంతో ప్రస్తుతం ఆర్ఓ ప్లాంట్ సక్రమంగా పనిచేస్తోంది. దీంతో పాఠశాలలోని విద్యార్థులందరికీ స్వచ్ఛమైన, సురక్షితమైన శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులోకి వచ్చింది.

**దశాబ్దాలు గడిచినా.. మమకారం చెక్కుచెదరలేదు...:** పాఠశాలను వీడి దశాబ్దాలు గడిచినా తాము విద్యాభ్యాసం చేసిన విద్యాసంస్థపై పూర్వ విద్యార్థులు చూపిన అభిమానం, సామాజిక బాధ్యత, నేటి విద్యార్థుల పట్ల వాత్సల్యం ఆదర్శంగా నిలుస్తుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. పూర్వ విద్యార్థుల సేవా స్ఫూర్తి ప్రస్తుత విద్యార్థులకు కూడా ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించింది. ఈ సందర్భంగా పాఠశాల వికాసంలో భాగస్వాములైన 1973--74 బ్యాచ్ పూర్వ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తరఫున ప్రధానోపాధ్యాయులు మండూరి రమణయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. పూర్వ విద్యార్థుల సేవా కార్యక్రమం పాఠశాల అభివృద్ధికి మరింత తోడ్పాటునందించేలా స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.

# పొదిలిలో బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం

**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 11**
బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నిర్వహించిన సమ్మె విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో ఉద్యోగులు విధులు బహిష్కరించి నినాదాలు చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వాలు ఆమోదించాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించాలని, లేకుంటే ఈ నెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజులపాటు సమ్మెకు దిగనున్నట్లు నాయకులు చెప్పారు. సమ్మెలో కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, ఇండియన్ బ్యాంక్, ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లతోపాటు కుంచేపల్లి, ఉప్పలపాడు యూనియన్ బ్యాంకు లకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీవారికి మేల్ చాట్ వస్త్రాలు సమర్పణ



**ఒంగోలు కల్చరల్, పెన్ పవర్ సెప్టెంబర్ 11**
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఒంగోలుకు చెందిన తుర్లపాటి సాయిబాబు.. విజయలక్ష్మి దంపతులు శుక్రవారం మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు. తుర్లపాటి సాయిబాబు దంపతులకు.. కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనంతో పాటు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అంద చేశారు. మేల్ చాట్ వస్త్రాలను సమర్పించిన తుర్లపాటి సాయి బాబు విజయలక్ష్మి దంపతులను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు అభినందించారు.

## దేశాభివృద్ధికి శాస్త్ర విజ్ఞానం ఎంతో అవసరం



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 11**
దేశ అభివృద్ధికి శాస్త్ర విజ్ఞానం ఎంతో అవసరమని కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే. రాజశేఖర్ పేర్కొన్నారు.జన విజ్ఞాన వేదిక ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ సహకారంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి సైన్సు సంబరాల్లో భాగంగా శుక్రవారం కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏ విశ్వరూప చారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించారు. సంబరాలలో వివిధ పాఠశాలల నుంచి పది టీములు పాల్గొని పరీక్షను వ్రాశారు.మండల స్థాయిలో విజేతలైన రెండు టీములను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏ విశ్వరూపం తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అధికారులు ప్రశ్న పత్రాల ను ఆవిష్కరించారు. ఆ సందర్భంగా సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులందరూ ప్రశ్నాపత్రాలను పరిశీలన చేసుకొని విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి భాగస్వాములవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు కె రాజశేఖర్, జనవిజ్ఞాన వేదిక మండల గౌరవ అధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య, అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, యుటియఫ్ మండల నాయకులు కృష్ణారెడ్డి, మండల రిసోర్స్ పర్సన్, కే పుల్లయ్య, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాచర్ల మండలంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సుడిగాలి పర్యటన

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం -పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

10 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల రాచర్ల మండలం అన్నంపల్లె గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమక్షంలో రహదారిని ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. నూతన సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. 30.80 లక్షలరూపాయలతో నూతన హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం: రాచర్ల పట్టణంలో రూ.30.80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం హెల్త్ సెంటర్న ఎమ్మెల్యే శ ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ హెల్త్ సెంటర్ను ప్రారంభించి, అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది అని అన్నారు నూతన హెల్త్ సెంటర్ ద్వారా రాచర్ల ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని తెలిపారు.

**రాచర్ల అభివృద్ధికి మరో ముందడుగు**

43.60 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన స్వర్ణ గ్రామ కార్యాలయంలో రాచర్ల మండలం సత్యవోలు గ్రామంలో ప్రజలకు మెరుగైన, సులభతరమైన ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా రూ.43.60 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన స్వర్ణ గ్రామ కార్యాలయం భవనాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. నూతన సచివాలయం అందుబాటులోకి రావడంతో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ సేవలు మరింత చేరువ కానున్నాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న భవనాన్ని పూర్తి స్థాయిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేస్తుంది అని ఇందుకు స్థలము బహుకరించిన వద్దే వీరారెడ్డి , భావన నిర్మాణానికి దూదేకుల సయ్యద్మియ, రమేష్ రెడ్డి గ సహకారం అందిస్తూ పూర్తి చేశారు అని ఎమ్మెల్యే గారు తెలిపారు.

**58 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం**

రాచర్ల మండలం రంగారెడ్డి పల్లె గ్రామంలో రూ.58 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని పురాతన శివాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు,ఈ సందర్భంగా గ్రామస్తుల సమక్షంలో రహదారిని ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. నూతన సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగుతాయన్నారు. కార్యక్రమంలో రాచర్ల మండలళి11/09, 12:26?జూఎరి ఝఎవంష్ట్ర ఞణూ ౹ాతీవం: లి10 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల.

గిద్దలూరు: రాచర్ల మండలం అన్నంపల్లె గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును గౌ ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమక్షంలో రహదారిని ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే గారు తెలిపారు. నూతన సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో రాచర్ల మండల ప్రముఖులు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

11/09, 12:51?జూఎరి ఝఎవంష్ట్ర ఞణూ ౹ాతీవం: లి30.80 లక్షలరూపాయలతో నూతన హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు: రాచర్ల పట్టణంలో రూ.30.80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం హెల్త్ సెంటర్ను గౌ ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ హెల్త్ సెంటర్ను ప్రారంభించి, అందుబాటులోకి తీసుకువచ్చారు.లి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది అని అన్నారు నూతన హెల్త్ సెంటర్ ద్వారా రాచర్ల ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని తెలిపారు.

కార్యక్రమంలో రాచర్ల మండల ప్రముఖులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

11/09, 3:11?జూఎరి ఝఎవంష్ట్ర ఞణూ౹ాతీవం: లిరాచర్ల అభివృద్ధికి మరో ముందడుగు

43.60 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన స్వర్ణ గ్రామ కార్యాలయం ప్రారంభం : ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు: రాచర్ల మండలం సత్యవోలు గ్రామంలో ప్రజలకు మెరుగైన, సులభతరమైన ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా రూ.43.60 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన స్వర్ణ గ్రామ కార్యాలయం భవనాన్ని గౌరవ ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ప్రారంభించారు. నూతన సచివాలయం అందుబాటులోకి రావడంతో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ సేవలు మరింత చేరువ కానున్నాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న భవనాన్ని పూర్తి స్థాయిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేస్తుంది అని ఇందుకు స్థలము బహుకరించిన వద్దే వీరారెడ్డి గారు, భావన నిర్మాణానికి దూదేకుల సయ్యద్మియ, రమేష్ రెడ్డి గారు సహకారం అందిస్తూ పూర్తి చేశారు అని ఎమ్మెల్యే గారు తెలిపారు. కార్యక్రమంలో రాచర్ల మండల ప్రముఖులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, మండల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**58 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం**

రాచర్ల మండలం రంగారెడ్డి పల్లె గ్రామంలో రూ.58 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును గౌ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని పురాతన శివాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు,ఈ సందర్భంగా గ్రామస్తుల సమక్షంలో రహదారిని ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే గారు తెలిపారు. నూతన సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాచర్ల మండల ప్రముఖులు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు ప్రముఖులు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నాగార్జున పబ్లిక్ స్కూల్లో ఘనంగా హిందీ దివస్ ప్రీ-సెలబ్రేషన్స్





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 11**

నాగార్జున పబ్లిక్ స్కూల్లో హిందీ దివస్ను పురస్కరించుకుని ప్రీ-సెలబ్రేషన్స్ను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థుల్లో హిందీ భాష పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, భారతదేశంలోని భాషా వైవిధ్యం సాంస్కృతిక విలువల పట్ల అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది.ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ భాషకు సంబంధించిన ప్రసంగాలు, కవితలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను చక్కగా ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వి. శాలిని రెడ్డి మాట్లాడుతూ భాష అనేది కేవలం భావాలను వ్యక్తపరిచే సాధనం మాత్రమే కాదు; అది మన సంస్కృతి, సంప్రదాయాలు భావోద్వేగాలను తరతరాలకు అందించే వారధి. విద్యార్థులు హిందీతో పాటు అన్ని భారతీయ భాషలను గౌరవిస్తూ, వాటి గొప్పతనాన్ని తెలుసుకోవాలి. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలతో పాటు సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి" అని అన్నారు. హిందీ దివస్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ, భారతదేశంలోని భాషా వైవిధ్యాన్ని గౌరవించాల్సిన అవసరాన్ని ఉపాధ్యాయులు తెలియజేశారు. వివిధ కార్యక్రమాల్లో విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు వి. మర్రెడ్డి, కె. శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ డి. శివ కుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మార్కాపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి -ఎస్ డి మౌలాలి





**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏ ఐ కె ఎస్ ) ఆంధ్రప్రదేశ్ (బి కె ఎమ్ యూ ) ఆంధ్రప్రదేశ్ (చేతి వృత్తి దారుల సంఘం ఆధ్యరంలో జిల్లా సమితి పిలుపు మేరక సిపిఐ మండల సమితి ఆధ్వరంలో శుక్రవారం తహసీల్దార్ ఆఫీస్ దగ్గర దర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కనిగిరి నియోజకవర్గం కార్యదర్శి యస్ కె మౌలాలి పాల్గొని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఏర్పడిన ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వర్షాలు లేక తీవ్రమైన కరువు పరిస్థితులు ఉండడంతో ప్రజలకు కనీస అవసరాలు తీరే పరిస్థితి కనిపించడం లేదని ఉపాధి దొరకడం కష్టతరంగా మారిందని ముఖ్యంగా జిల్లాలోని 21 మండలాలు తీవ్రమైన కరువు గురయ్యాయి వర్షాలు లేక మార్కాపురం జిల్లా పరిధిలోని 21 మండలాలు రైతులు పంట సాగు చేయలేకపోతున్నారని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు కూలీలు సరైన పని దొరకక పొట్ట చేత పట్టుకొని వివిధ ప్రాంతాలకు వలస వెళుతున్నారన్నారు కొద్దిపాటి మంది ఇక్కడ జీవిస్తున్నప్పటికీ ఇక్కడ జీవనోపాధి దొరకక వర్షాభావ పరిస్థితుల్లో జీవనం కొనసాగించడం ఇబ్బంది పడుతున్నారు మార్కాపురం జిల్లాను ప్రభుత్వము వెంటనే కరువు జిల్లా గా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని కరువు భృతిని అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు అలాగే జిల్లాలో 21 మండలాల్లో వి బి జి రామ్ పనులను ప్రారంభించి ఉపాధి కూలీలు 200 రోజులు పని దినాలు కల్పించాలని, ప్రతికూలికి 600 రూపాయలు కూలి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పశుపోషకులకు పశువుల దాణా అందించాలి డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసీల్దారు కె దర్మతేజ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి యస్ కే వై పెద మస్తాన్ సహాయ కార్యదర్శులు గువ్వల నరసిమ్హులు సవరం రమేష్ 'ఎన్ నారాయణ, ఆర్ నారయణ ఆదిలక్ష్మమ్మ, ఎన్ రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీకి 30 మంది ఎంపిక

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 11**

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి 34 ఆంధ్ర బెటాలియన్, ఒంగోలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌సీసీ ప్రవేశాల ఎంపికలో 30 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. గురువారం నిర్వహించిన ఎంపిక ప్రక్రియ అనంతరం శుక్రవారం ఎంపికైన విద్యార్థుల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల కోశాధికారి, ఎమ్మెల్సీ డా. కె. కంచర్ల శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై ఎంపికైన క్యాడెట్లను అభినందించి, ఎన్‌సీసీ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం, దేశసేవా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు.కళాశాలలో ప్రతి ఏడాది ఎన్‌సీసీ ప్రవేశాలు నిర్వహించి క్యాడెట్లకు శిక్షణ అందిస్తున్నారని, గతంలో కళాశాలకు చెందిన పలువురు క్యాడెట్లు జాతీయ స్థాయి ఎన్‌సీసీ శిబిరాలకు ఎంపికై విశేష ప్రతిభ కనబర్చి కళాశాలకు గుర్తింపు తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియను 34 ఆంధ్ర బెటాలియన్కు చెందిన సుబేదార్ మేజర్ సుమేష్ ఎం., సుబేదార్ ఇంద్రజీత్, హవిల్దార్ చంద్రశేఖర్.కె నిర్వహించగా, ఎన్‌సీసీ కేర్‌టేకర్ ఆఫీసర్ వై. సంతోష్ కుమార్ సమన్వయం చేశారు.



ఎత్తు, బరువు, శారీరక దారుఢ్య పరీక్షలు, రన్నింగ్, ధ్రువపత్రాల పరిశీలన, రాత పరీక్షల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. చి. రవికుమార్ ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, ఎన్‌సీసీ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. వి. హరిబాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కూడా ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# చెకుముకి ప్రతిభా పరీక్షల్లో ఆల్ఫా విద్యార్థుల ప్రతిభ



**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 11**

పొదిలిలో జరిగిన చెకుముకి టాలెంట్ పరీక్షల్లో ఆల్ఫా విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. జన విజ్ఞాన వేదిక సారథ్యంలో శుక్రవారం నాడు స్థానిక పెన్షనర్ల భవన్లో టాలెంట్ టెస్ట్ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షల్లో ప్రైవేటు విభాగంలో ఆల్ఫా ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన కె.వి సురేంద్ర రెడ్డి పి ఉమామహేశ్వర్ పి ప్రణీతలు ఎంపికయ్యారు. ఆయా విద్యార్థులు జిల్లా ప్రతిభా పరీక్షలకు అర్హత సాధించారు. ఆయా విద్యార్థులను పాఠశాల యాజమాన్యంతో పాటు ప్రిన్సిపాల్ వేల్పుల వెంకట్ , వైస్ ప్రిన్సిపాల్ ప్రిస్కిలా రాణి తోపాటు పలువురు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# కరువును జాతీయ విపత్తుగా కేంద్రం ప్రకటించాలి

## రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 11**


రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను వెంటనే ప్రకటించి, సహాయ చర్యలు చేపట్టాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర సమితి, సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం, చేతి వృత్తిదారుల సంఘాల పిలుపులో భాగంగా శుక్రవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవివి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 688 మండలాలు ఉండగా 653 మండలాలో వర్షపాతం చాలా తక్కువగా నమోదు కావడంతో కరువు విలయతాండవం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్లో లో అనావృష్టివల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సాధారణ వర్షపాతం కంటే భారీగా లోటు ఏర్పడటంతో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని,పత్తి పంట ఎదుగుదల లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వేరుశనగ సాగు భారీగా తగ్గిపోయిందని . ఇప్పటికే సాగు చేసిన పంటలు కూడా ఎండుముఖం పట్టాయని ఇతర పంటలు కూడా చేతికొచ్చే పరిస్థితి కనిపించడం లేదని . సాగు చేసిన వరి పంటకు కూడా అవసరమైన నీరు అందక దిగుబడి తీవ్రంగా పడిపోయే ప్రమాదం ఉందన్నారు. వర్షాభావం వ్యవసాయ రంగానికి పరిమితం కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు సాగు కాకపోవడంతో వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని అన్నారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు చేతివృత్తిదారులు అప్పుల భారంలో కూరుకుపోయే ప్రమాదం మరింత పెరిగిపోయిందని,రైతులు వేసిన పంట చేతికి రాక రైతులు దిగాలు చెందుతున్నారని,ఉపాధి పనులు కల్పిస్తే వలసలు వెళ్లకుండా ఆపవచ్చు. కాని రాష్ట్ర ప్రభుత్వం అటువైపు ఆలోచించడం లేదు. రైతులు మూగజీవాలకు మేత, త్రాగు నీరు లేక అమ్ముకుంటున్న ఇంత తీవ్రమైన కరువు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెతినట్లు వ్యవహరిస్తున్నది. ఇప్పటికయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, కరువు సహాయక చర్యలను ప్రారంభించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత తీవ్ర వర్షాభావ పరిస్థితులను జాతీయ విపత్తుగా ప్రకటించి, రాష్ట్రానికి ప్రత్యేక కరువు సహాయ ప్యాకేజీని విడుదల చేయాలన్నారు. కరువు మండలాలుగా ప్రకటించిన ప్రాంతాల్లో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులందరికీ ఇన్పుట్ సబ్సిడీ కింద ఎకరానికి 50 వేల రూపాయలు తో పాటు, పంటల బీమా పరిహారాన్ని తక్షణమే చెల్లించాలన్నారు. 2026 నాటికి ఉన్న అన్ని రకాల రైతు, కౌలు రైతుల పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని తెలిపారు. ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు అవసరమైన నీటి రవాణా ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావిత గ్రామాల్లో పశువులకు ఉచితంగా మేత, తాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. కరువు ప్రభావిత రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులకు నెలకు రూ.10,000 చొప్పున కరువు పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోరైతు సంఘం జిల్లా కన్వీనర్ దేవేండ్ల శ్రీనివాస్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాథం, మండల కార్యదర్శి మన్నే సాంబశివరావు, వై వెంకట శివయ్య, పి.తిరుమలయ్య, ప్రజానాట్య మండలి నాయకులు గుంటూరు శ్రీను, నూర్జహాన్, పూర్ణకంటి తిరుమలయ్య, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపు కోవాలి

## పొదిలి ఎస్ ఐ రాజేష్

**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 11**

వినాయక చవితి పండుగను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ సూ రెడ్డి రాజేష్ కోరారు. శుక్రవారం నాడు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో పండుగ నిర్వాహకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రాజేష్ మాట్లాడుతూ పండుగ పేరుతో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే వినాయక మండపాల వద్ద డీజేలా ఏర్పాటుపై నిషేధం ఉందని, నిబంధనలను ఎవరు అతిక్రమించిన ఉపేక్షించేది లేదని ఎస్ ఐ రాజేష్ హెచ్చరించారు. నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొన్న, లేదా మండపాల వద్ద అల్లర్లు సృష్టించిన అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేష్ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు.



# సత్యానికి ప్రతిరూపం "సైన్స్"

### చిన్నతనము నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి. మండల విద్యాశాఖ అధికారి ఎన్. అశ్వినీ కుమార్.

### అజ్ఞానం ఉన్నచోట జ్ఞానముతో కూడిన శాస్త్రీయ ప్రచారం అంతే ముఖ్యము.

### చెకుముకి మండల స్థాయి సైన్స్ సంబరాలలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి. స్వరూప రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి పరీక్ష స్థానిక స్ప్రింగ్ బోర్డ్ అకాడమీ లో ఘనంగా నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి స్వరూప రెడ్డి మాట్లాడుతూ సైన్సు సత్యానికి ప్రతిరూపమని, శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, సంస్కరణ వాదాన్ని, శాస్త్రీయ పరిశీలన పెంపొందించడం ప్రతి పౌరుని విధి అని చెప్పిన భారత రాజ్యాంగము ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాల కన్నా విశిష్టమైనది అన్నారు. 28 జిల్లాలలో 77 రెవెన్యూ డివిజన్లో 650 మండలాల్లో నాలుగు లక్షల 60 వేల మందికి పైగా విద్యార్థులు చెకుముకి పాఠశాల స్థాయి సైన్స్ సంబరాల్లో పాల్గొని అందులో విజేతలుగా నిలిచిన వారు మండల స్థాయి చెకుముకి సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో మూఢనమ్మకాల పట్ల అవగాహన కల్పించి వాటిని నిర్మూలించేందుకు, సైన్స్ పట్ల ఆశక్తిని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు, విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను బయటికి తీయడమే జన విజ్ఞాన వేదిక లక్ష్యం అన్నారు. విద్యాశాఖ అధికారి ఎన్. అశ్వినీ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను చెకుముకి సైన్స్ సంబరాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, పాఠశాల యాజమాన్యాలను, ఉపాధ్యాయులను అభినందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులలో సృజనాత్మకత, ఊహాశక్తిని పెంచేందుకు 38 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు విలువలతో కూడిన విజ్ఞానాన్ని సంపాదించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు ప్రతి విద్యార్థి శాస్త్రీయ ఆలోచన విధానాన్ని అలవర్చుకొని నిజాలు మాత్రమే నమ్మే వివేకాన్ని పెంపొందించుకోవాలన్నారు. స్ప్రింగ్ బోర్డ్ అకాడమీ చైర్మన్ డాక్టర్ జె.వి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పోటాపోటీగా చెకుముకి సైన్స్ సంబరాల్లో




పాల్గొనడం శుభ పరిణామం ఇది కేవలం సాధారణ పరీక్ష కాదని, విద్యార్థుల్లో దాగి ఉన్న అసలైన ప్రతిభను వెలికి తీయడమే చెకుముకి సైన్స్ సంబరాల లక్ష్యం అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి చెకుముకి సంబరాలలో పాల్గొన్న 19 టీమ్ ల ఫలితాలను ప్రకటించారు. అతిథుల మధ్య చెకుముకి మండల స్థాయి ప్రశ్నాపత్రాల విడుదల జరిగింది. ఈ కార్యక్రమంలో పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ శివపురం ఆంజనేయులు ప్రవేట్ పాఠశాల అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కే రామిరెడ్డి స్ప్రింగ్ బోర్డ్ అకాడమీ ప్రిన్సిపాల్ జె శ్వేత ప్రియదర్శిని డైరెక్టర్ పి మని చైతన్య చెకుముకి సైన్స్ సంబరాలు కన్వీనర్ బి. ఈశ్వర్ కుమార్, వెంకటనారాయణ, వివిధ పాఠశాలల ప్రతినిధులు, వాలంటీర్స్ హాజరయ్యారు. మండల స్థాయి




చెకుముకి సైన్స్ సంబరాలలో ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ యాదవ బజార్ గిద్దలూరు ద్వితీయ స్థానాన్ని జిల్లా పరిషత్ హైస్కూల్ ముండ్లపాడు కైవసం చేసుకుంది. తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ పొదల కుంటపల్లె , జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సంయుక్తంగా కైవసం చేసుకుంది. ప్రైవేటు పాఠశాలల్లో ప్రథమ స్థానాన్ని సూర్య విద్యా నికేతన్, ద్వితీయ స్థానాన్ని విశ్వ భారతి హై స్కూల్, తృతీయ స్థానాన్ని స్ప్రింగ్ బోర్డ్ అకాడమీ, సూర్య విద్యానికేతన్ టీములు సంయుక్తంగా విద్యార్థులు కైవసం చేసుకున్నారు.

ఈనెల 27న జరిగే మార్కాపురం జిల్లాస్థాయి సైన్స్ సంబరాలకు జిల్లా పరిషత్ హై స్కూల్ కో ఎడ్యుకేషన్ యాదవ బజార్ గిద్దలూరు టీం, సూర్య విద్యా నికేతన్ టీం ఎన్నికైనట్లు చెకుముకి సైన్స్ సంబరాల కన్వీనర్ బి. ఈశ్వర్ కుమార్ ప్రకటించారు. విద్యార్థులకు పార్టిసిపేషన్ బహుమతులు, ప్రశంసాపత్రాలు, , బహుమతుల రూపంలో పుస్తకాలు ప్రధానం చేశారు.

## గర్భిణుల ఆరోగ్యాభివృద్ధే లక్ష్యం

### పోషణ మసోత్సవాలు

### ప్రాజెక్ట్ సీడీపీఓ మహిత



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

గిద్దలూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో చిన్నారుల, గర్భిణుల ఆరోగ్యాభివృద్ధే లక్ష్యంగా 'పోషణ మాసోత్సవాలు' ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మహిత ఆదేశాల మేరకు, సూపర్వైజర్ శ్రీమతి జ్యోతి సమగ్ర సూచనలతో గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని మాయా బజార్ అంగన్వాడీ కేంద్రం (కోడ్ నెం: 10) లో "సంపూర్ణ పోషణ – ఇంటింట వెలుగు" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించిన అంగన్వాడీ కార్యకర్తలు ఎస్. వరలక్ష్మి, ఎ. మున్నాలు స్థానిక ప్రజలకు, లబ్ధిదారులకు సంపూర్ణ పోషణ ప్రాధాన్యతపై సమగ్ర అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు , రక్తహీనత (ఎనీమియా)తో బాధపడుతున్న చిన్న పిల్లలు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం, ఐరన్ , విటమిన్లతో కూడిన పోషక పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. పౌష్టికాహార లోపం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ, స్థానిక కూరగాయలు, ఆకుకూరలు, తృణధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పౌష్టికాహారాన్ని ప్రతీ ఒక్క లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు, తల్లుల సంక్షేమానికి సంపూర్ణ పోషణే మూలస్తంభమని, ఈ దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## స్వర్ణాంధ్ర--2047 లక్ష్య సాధనలో గిద్దలూరులో అధికారులకు శిక్షణ




**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన స్వర్ణాంధ్ర--2047 లక్ష్య సాధనలో భాగంగా, గిద్దలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన వివిధ శాఖల మండల స్థాయి అధికారులకు జి డి డి పి, జీఎం డి పి కీలక పనితీరు సూచికలు కె పి ఈ పై సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమాన్ని పహ్లే ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గిద్దలూరుమండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. స్థానిక స్థాయిలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, డేటా ఆధారిత పాలన, పనితీరు పర్యవేక్షణ, లక్ష్యాల నిర్ధారణ , ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలుపై అధికారులకు శిక్షణ, అవగాహన కల్పించారు. స్వర్ణాంధ్ర--2047 లక్ష్యాలను క్షేత్రస్థాయి నుంచి సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమంలో వివరించారు. సంబంధిత శాఖల మండల స్థాయి అధికారులు చురుకుగా పాల్గొని శిక్షణ పూర్తి చేశారు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఆర్డీఓ ఎం. వెంకట శివ రామ్ రెడ్డి మార్గదర్శకత్వంలో, గిద్దలూరు నియోజకవర్గ యువ ప్రొఫెషనల్ మొహమ్మద్ ఫౌజాన్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## మండల స్థాయిలో చెకుముకి సైన్సు పరీక్షలు

### విజేతలకు బహుమతులు అందజేసిన డిప్యూటీ విద్యాశాఖ అధికారి సంజీవి -ఎస్సై వెంకటేశ్వర రెడ్డి



**సి ఎస్ పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 11**

చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి చెకుముకి పరీక్షలు మండల కేంద్రంలోని సి ఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ పరీక్షలలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి 10 టీములు పాల్గొనగా సి నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పల్లా రామకృష్ణ, షేక్ ఉస్మాన్, వేంపాటి గురుతేజ ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత పొందారు. శీలంవారిపల్లి కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులు ద్వితీయ స్థానం లో నిలిచారు. పోటీలలో పాల్గొనిన విద్యార్థులకు డి జి పేటకు చెందిన తులబందుల రవీంద్ర బహుమతులు సమకూర్చారు. రెడ్డిగారిపల్లి గ్రామస్తుడు బసిరెడ్డి మాల్యాద్రి విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేశారు విజేతలకు కనిగిరి డిప్యూటీ విద్యాశాఖాధికారి సంజీవి , యస్ ఐ వెంకటేశ్వరరెడ్డి చేతుల మీదుగా బహుతులు, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్, ప్రధాన కార్యదర్శి జె వెంకటరావు, సి యస్ పురం, అరివేముల ప్రధానోపాధ్యాయులు ఖాదరున్నిసాబేగం, వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, నళిని, కృష్ణారావు,బుర్రా శ్రీనివాసులు, కమ్మనేతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టు పూర్తి

### చంద్రబాబు నాయుడు కృషి

### ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 11**

మూడు దశబ్దాలుగా నాలుగు జిల్లాల ప్రజలు ఎదురు చూస్తున్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయి కృష్ణ జలాలు పరవళు త్రోక్కడం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి అని, ఇది చారిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర. కందుకూరు మాజీ శాసనసభ్యులు సీనియర్ టిడిపి నాయకులు శివరాం లు పేర్కొన్నారు. శుక్రవారం మార్కాపురం జిల్లాలోని ఎర్రగొండపాలెం నియోజకవర్గ లోగల పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును వారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆషామాషీగా జరగలేదని, ఒక యాగంలా సాగిందని అన్నారు. ఎవరైతే ప్రాజెక్టుకు పునాది రాయి వేసి ప్రారంభించారో వారే 30 సంవత్సరాల తర్వాత ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణమ్మ జలాలను విడుదల చేయడం జరిగిందని ప్రశంసించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు జిల్లాల ప్రజల మనసులు గెలుచుకున్నారని చంద్రన్న సేవలను కొనియాడారు. వెలుగొండ ప్రాజెక్టు ద్వారా కరువు ప్రాంతాల సాగునీరు, త్రాగు నీరు సమస్యలు పూర్తిగా తీరానున్నాయని హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు, మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు షేక్ జిలాని, రైతు సంఘం నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పి కృష్ణమూర్తి, దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ఎన్ డి ఎ కూటమికి ఘన విజయం అందించాలి

### ఓటర్లకు బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి

**పెద్దదోర్నాల పెన్ పవర్ డిసెంబర్ 11**

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 2024 సాధారణ ఎన్నికల్లో విజయం అందించిన విధంగానే కూటమి అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించి, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజలు మరింత బలాన్ని అందించాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.. ప్రధాని మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు విజనరీ నాయకత్వంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని అన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ముఖ్యంగా మార్కాపురం జిల్లాగా ఏర్పాటు కావడం, పూల సుబ్బయ్య



వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. మార్కాపురం ప్రాంత సమగ్ర అభివృద్ధికి సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు వంటి రంగాల్లో మరింత ప్రగతి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వానికి స్థానిక సంస్థల్లో బలమైన ప్రజా మద్దతు లభిస్తే అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే కూటమి అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించి, మార్కాపురం ప్రాంత అభివృద్ధికి ప్రజలు తమ ఓటుతో బలమైన తీర్పు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కోరారు.

## తెట్టులో "మన అంగన్వాడీ మన బాధ్యత" కార్యక్రమం




**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబరు 11:**

మండలంలోని తెట్టు సెక్టార్లులోని తెట్టు అంగన్వాడీ కేంద్రంలో 9వ పోషణ కార్యక్రమం ఉలవపాడు ప్రాజెక్టు సిడిపిఓ మాధవి లత ఆదేశాలు మేరకు సూపర్వైజర్ కామేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గర్భవతులు బాలింతలు తల్లులు కిషోరి బాలికలు కు పౌష్టికాహారం గురించి తెలియజేశారు. ఆహారం వైవిధ్యం ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు ప్రాంతీయ వంటకాలు మరియు ఆరోగ్యకరమైన ఆహారాలు అలవాట్లు పై అవగాహన ఈ కార్యక్రమంలో కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరియు ఇంటిదగ్గర నూనెలు, చెక్కర, ఉప్పు వినియోగంపై అవగాహన కల్పించడమైనదని సూపర్వైజర్ కామేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పి.ప్రసన్న, ఈ.అనురాధ , ఆయాలు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం

### టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 11**

పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేదుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఏ ఒక్కరు అనారోగ్యంతో బాధ పడకూడదని ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో 47 మంది కి రూ:49, 89, 985 రూపాయల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలతో ప్రవేటు వైద్యశాల లో చికిత్స లు పొందిన వారు ఎరిక్షన్ బాబు వద్దకు వెళ్ళి చికిత్స కు సంబంధించిన వివరాలు అందించి సహాయం కోరడంతో ఆయన వీరందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా చేసారు. దీంతో లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎరిక్షన్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండలపార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లి కార్జున, సీనియర్ నాయకులు మంత్రునాయక్, బోగోలు సుబ్బారెడ్డి, వేగినాటి శ్రీనివాస్, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, తోట మహేష్ నాయుడు, మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ వలి, షేక్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి చెకుముకి సైన్ సంబరాలు పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

చెకుముకి సైన్ సంబరాల్లో భాగంగా శుక్రవారం కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,గౌరవాధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య, జిల్లా కార్యదర్శి ఏ విశ్వరూపం అభినందించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైన్స్ సంబరాలలో భాగంగా శుక్రవారం కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. సదరు పోటీలలో మండలంలోని పది పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరై టాలెంట్ టెస్ట్ రాశారు. అనంతరం న్యాయ నిర్ణీతలు విజేతలను ప్రకటించారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి సర్వైట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి బొడ్డువాని పల్లెలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలల విద్యార్థులు విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జన విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, గౌరవాధ్యక్షులు అబ్బూరి అల్లూరయ్య,జిల్లా కార్యదర్శి ఏ విశ్వరూపం తెలుపుతూ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఆ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పలు పాఠశాలల నుంచి తరలివచ్చిన ఉపాధ్యాయులు ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులు సి ఆర్ పి కే పుల్లయ్య, విజేతులైన విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేద్దాం

## రాష్ట్ర వైస్సార్సీపీ అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 11**

త్వరలో జరగబోయే ఎన్నికలు నీతికి అవినీతికి నమ్మకానికి వమ్మకానికి జరగబోతున్నాయని, అధికార కూటమి ప్రభుత్వం ఎత్తుల చిత్తులతో గెలవాలని ప్రయత్నిస్తుందని, వారి కుట్రలను చేధించి స్థానిక ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేద్దామని రాష్ట్ర వైస్సార్సీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం లో ఆయన పాల్గొని ప్రసంగించారు.అధికారంలో కి వచ్చి రెండేళ్లు అయిన ఒక పెన్షన్, ఒక ఇంటి స్థలం ఇవ్వకుండా స్థానిక ఎన్నికలు వచ్చేసరికి, పోటీ చేసి గెలిచే దైర్యం లేక కూటమి ప్రభుత్వం పెన్షన్ల డ్రామా మొదలు పెట్టిందని అన్నారు.అధికారంలేదని వెనుకడుగు వేయవద్దని, కూటమి అధికారంలో ఉన్న త్రిపురాంతకం, పుల్లల చెరువు మండలాలలో కీలక పదవులు దక్కించుకున్నమన్నారు. నామినేషన్ల సమయంలో ఏకగ్రీవాలు చేసేందుకు ప్రయత్నించినా, అక్రమ కేసులు పెట్టాలని చూసిన వైస్సార్సీపీ భయపడే ప్రసక్తి లేదని గ్రామ, మండల నాయకులు స్థానిక ఎన్నికల సమరానికి సిద్ధం కావాలన్నారు. గ్రామాలలో, మండలంలో కమిటీలు వేసి అందరి ఆమోదంతో అభ్యర్థి ఎంపిక చేసి సమిష్టి కృషి తో గెలుపు సాధిద్దామని, ఎవరైనా ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకం చేస్తే చర్యలు తప్పవని అన్నారు.స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకోసం పనిచేసినవారికి పార్టీ సముచిత స్థానం ఇస్తుందన్నారు.వైస్సార్సీపీ శ్రేణులు స్థానిక ఎన్నికలకు అవసరమైన అభ్యర్థుల ఎంపిక, నామినేషన్లకు ప్రక్రియకు సిద్ధం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తి రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి, పట్టణ అధ్యక్షులు కందూరి కాశీ విశ్వనాధ్, జడ్పీటీసీ చేదురి విజయభాస్కర్, దోర్నాల మండల పార్టీ అధ్యక్షులు గంట వెంకటరమణరెడ్డి, పుల్లలచెరువు అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు, త్రిపురాంతకం ఎంపీపీ ఆళ్ల ఆంజినేయరెడ్డి, పుల్లలచెరువువైస్ ఎంపీపీ లింగం రాములు, ఎస్టీజిల్లా నాయకులు రాములు నాయక్, ఆర్య వైశ్య నాయకులు కందూరి గురు ప్రసాద్,ఐ వి సుబ్బారావు, యస్వి రమేష్,యక్కలి రాంబాబు, మహిళ నాయకులు అరుణ బాయ్, పల్లె సరళ, శారదా తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు పట్టణంలో బ్యాంక్ ఉద్యోగుల నిరసన ధర్నా






**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

గిద్దలూరు పట్టణం లో స్టేట్ బ్యాంకు ఆవరణలో.. బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గిద్దలూరు పట్టణంలో ఆల్ బ్యాంక్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా ర్యాలీని నిర్వహించారు. ఇచ్చిన హామీని 5 రోజుల బ్యాంకింగ్ అమలు ప్రభుత్వ ఏకపక్ష, వివక్షాపూరిత పి ఎల్ ఐ పథకాన్ని ఉపసంహరించుకోవాలని మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించండి ఐదు రోజుల పని దినాలు అమలు పనితీరు ఆధారిత ప్రోత్సాహక పథకం వివక్ష తొలగింపులో తదితర డిమాండ్లపై సమ్మె చేపట్టినట్లు యూనియన్ నాయకులు అవినాష్, జెల్లి సురేష్, సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని బ్యాంకుల యూనియన్ నాయకులు అధికారులు ఉద్యోగులు , సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఆవులయ్య పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

### శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### అద్దంకి సీఐ సుబ్బరాజు హెచ్చరిక



**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) సెప్టెంబర్ 11:**

వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా వినాయక మండపాల నిర్వాహకులు, డీజే సౌండ్ సిస్టమ్స్ యజమానులతో అద్దంకి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అద్దంకి సీఐ సుబ్బరాజు హాజరై పలు కీలక సూచనలు, మార్గదర్శకాలను జారీ చేశారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సీఐ స్పష్టం చేశారు. మండపాలను ఏర్పాటు చేసుకునే కమిటీలు తప్పనిసరిగా సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు. ముఖ్యంగా డీజేల వినియోగంపై ఉన్న నిబంధనలను కచ్చితంగా పాటించాలని, నిర్దేశిత శబ్ద పరిమితులను మించి అతిగా శబ్దం చేస్తూ రోగులు, వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో నిర్ణీత వేళల వరకే మైకులు వినియోగించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపకరణాలను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శోభాయాత్రలు, నిమజ్జన సమయాల్లో ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా పోలీసులకు సహకరించాలని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలు నిర్వహించాలని సీఐ సుబ్బరాజు విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి హామీ పనుల లొకెషన్ ను కేంద్ర బృందం పరిశీలన

### సిడబ్ల్యూసి, ఎంఓఆర్డి అధికారి వి రాజ్ కుమార్

**సి ఎస్ పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

నియోజకవర్గ పరిధిలోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, సి.ఎస్.పురం మండలాల్లో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను కేంద్ర ప్రభుత్వ బృందం శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు పరిశీలనలో భాగంగా భాగంగా మండలంలోని కోవిలంపాడులో సోఫిట్స్ , పుల్లగోరపల్లి పంచాయతీ పరిధిలోని గుంత చెన్నంపల్లి గ్రామంలో చేపట్టిన కుంట పనుల 2.0 వెరిఫికేషన్ (లోకేషన్) సిడబ్ల్యూసీ, ఎంఓఆర్డీ అధికారి వి. రాజ్ కుమార్ పరిశీలించారు.కోవిలంపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన సోక్పిట్లను, గుంత చెన్నంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కుంటలను కేంద్ర బృందం పరిశీలించింది. పనులు చేపట్టిన విధానం, వాటి నాణ్యత, ప్రజలకు ఉపయోగపడుతున్న తీరు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించారు. పనులను పరిశీలించిన అనంతరం కేంద్ర బృందం అధికారి వి. రాజ్ కుమార్ పనుల లోకేషన్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం ఉపాధి సిబ్బంది కేంద్ర బృందం అధికారి వి రాజ్ కుమార్ ను శాలువా తో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏపీవో సుబ్బారావు, ఈసి వెంకట్రావు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.





# స్కిల్ ఎడ్యుకేషన్‌లో తూర్పు గంగవరం జడ్పీ పాఠశాల ప్రభంజనం

**తాళ్లూరు సెప్టెంబర్ 11 పెన్ పవర్ :**

విద్యార్థులలో విద్యుత్ తో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా అమలు చేస్తున్న స్కిల్ ఎడ్యుకేషన్ లో తూర్పు గంగవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మార్చి నెలలో నిర్వహించిన ఒకేషనల్ విద్య పరీక్షలు ఫలితాలు మార్కుల మెమోలు విడుదల కాగా పాఠశాలకు చెందిన మొత్తం 43 ఇండియా విద్యార్థులు పరీక్షలకు హాజరై 43 మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణతను సాధించింది. స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల పైనే కాకుండా ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే వృత్తి నైపుణ్యాలు ప్రాక్టికల్ నాలెడ్జ్ పని పట్ల అవగాహన కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై శిక్షణ అందుతుంది. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి వివిధ రంగాలకు సంబంధించిన ప్రాథమిక నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా ఉన్నత విద్యుత్ తో పాటు ఉద్యోగ అవకాశాలు సిద్ధమవుతున్నరు. తూర్పు గంగారం పాఠశాలలో నిర్వహిస్తున్న ఒకేషనల్ విద్యలో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన విభాగంలో నలుగురు విద్యార్థులు 100కి వంద మార్కులు హెల్త్ కేర్ విభాగాలు ఇద్దరు విద్యార్థులు 100కు 100 మార్కులు సాధించడం విశేషం. మొత్తంగా ఆరుగురు విద్యార్థులు పూర్తి మార్కులు సాధించడం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రుల ఆనందాన్ని నింపింది. ఈ



సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైయస్సార్ కె ప్రసాద్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు పాఠశాలలకు గర్వకారణమని ఒకేషనల్ విద్య ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందిస్తూ భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకునేలా తీర్చి దిద్దుతామన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ సీనియర్ ఉపాధ్యాయులు పవన్ కుమార్ రెడ్డి పాఠశాల ఒకేషనల్ ట్రైనర్ లు వై. అంజిబాబు సి.హెచ్ దావీదు మరియు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# నవోదయ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

### ప్రాథమిక విద్యార్థులకు రాత సామగ్రి అందజేత-అడవిరాజుపాలెం పాఠశాలల్లో సేవా కార్యక్రమం





**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబరు 11:**

మండలంలోని అడవిరాజుపాలెం జడ్.పీ.హెచ్.ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పిగిలి మనోహరం (వర్ష హెల్ప్ లైన్) ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అడవిరాజుపాలెం పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న 10 మంది విద్యార్థులకు నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు సన్నద్ధం కావడానికి అవసరమైన సుమారు రూ.3,000 విలువైన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. అదేవిధంగా ఎంపీపీఎస్ అడవిరాజుపాలెం పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు సుమారు రూ.2,000 విలువైన పలకలు, బలపాలు, పెన్సిళ్లు తదితర రాత సామగ్రితో పాటు 'నో బ్యాగ్ డే' కార్యక్రమానికి అవసరమైన డ్రాయింగ్ బుక్స్, క్రేయాన్స్‌ను గ్రామస్తుల సహకారంతో అందించారు. విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, ప్రతిభావంతులైన విద్యార్థులను నవోదయ వంటి విద్యాసంస్థల ప్రవేశ పరీక్షలకు సిద్ధం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామస్తుల సహకారంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిగిలి మనోహరం, పి.మల్యాద్రి, శ్రీమతి వరలక్ష్మి పీ.ఎస్.హెచ్.ఎం, ఎన్.సుందర్ రాజు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరి పింఛన్ దరఖాస్తు నమోదు చేయాలి

### ప్రాజెక్టు డైరెక్టర్ బి శివ నారాయణ





**సి.ఎస్.పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 11**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుంచి కొత్త పింఛన్ దరఖాస్తులను నమోదు చేసి, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మండల స్పెషల్ ఆఫీసర్, వెలుగు-డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శివన్నారాయణ అన్నారు శుక్రవారం మండలంలోని స్వర్ణ గ్రామ కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొత్త పింఛన్ల దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలించి, దరఖాస్తుదారులకు అందుతున్న సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తుల నమోదులో జాప్యం లేకుండా, పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో పోషణపై అవగాహన మండల కేంద్రంలోని అంగన్వాడీ-4 కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోషణ మాసం మహా కార్యక్రమంలో భాగంగా కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల తల్లులకు అందిస్తున్న బాలామృతం, గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేస్తున్న రేషన్, పోషకాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారులకు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను చేసుకునేలా తల్లులకు అవగాహన కల్పించాలన్నారు.

**మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలి**

తదుపరి వెలుగు కార్యాలయాన్ని తనిఖీ చేసి వివోఏల పనితీరుపై సమీక్ష నిర్వహించారు ప్రతి నెల 15వ తేదీ లోపు మొబైల్ బుక్ కీపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు ఫాం నాన్ ఫామ్ కార్యక్రమాలను గుర్తించి గ్రౌండింగ్ చేయాలని సూచించారు ఆదాయ మార్గాలను పెంచే కార్యక్రమాలపై దృష్టి సారించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల స్టాప్ మరియు ఐసిడిఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది మరియు వివోఏలు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు

### - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు

### - ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం





**ఒంగోలు టౌన్, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా ప్రజలకు సేవలు అందిస్తుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. నియోజకవర్గం లోని నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు తమ సమస్యలను శాసనసభ్యులు దృష్టికి తీసుకురాగా, ప్రతి అర్జీని పరిశీలించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శుక్రవారం ప్రజల నుండి 59 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని పేర్కొంటూ, రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూనే, రాష్ట్ర అభివృద్ధికి అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు ఎలాంటి ఆలస్యం లేకుండా పరిష్కారమయ్యే లా సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేసి, ప్రతి సమస్యపై సానుకూల చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు వారు స్పష్టం చేశారు.

# నూతన ఎంపీడీవో చక్రపాణిని కలిసిన ఇండ్ల వెంకట సత్యం

**సి ఎస్ పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 11**

సి ఎస్ పురం నూతన ఎంపీడీవో నియమితులై బాధ్యతలు స్వీకరించిన చక్రపాణి ప్రసాద్ ని జిల్లా బిజెపి కార్యదర్శి ఇండ్ల వెంకట సత్యం శుక్రవారం మర్యాదపురం కలిశారు ఈ సందర్భంగా మండలంలో ఉన్న సమస్యలను మరియు మండల కేంద్రం సి ఎస్ పురం పంచాయతీలో నెలకొన్న సమస్యలను సత్యం ఎంపీడీవో కు వివరించారు.



# నేడు గిద్దలూరులో ఎంపీ మాగుంట పర్యటన





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

నేడు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి గిద్దలూరు లో పర్యటించనున్నారు. ఈసందర్భంగా పలు అభివృధికార్యక్రమాలో పాల్గొననున్నారు ఎమ్మెల్యే ముత్తుములతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి శనివారం ఉదయం గిద్దలూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు ఈ సందర్భంగా నియోజవర్గంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.

**షెడ్యూల్ వివరాలు :**

ఉదయం : 8.00 లకు గిద్దలూరు పట్టణం, ఒంగోలు రోడ్డు, కొత్తపట్నం సమీపంలోని టీడీపీ కార్యాలయంలో కూటమి శ్రేణులతో కలిసి అల్పాహారం..

ఉదయం 8.30 లకు కృష్ణంశెట్టి పల్లె గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన సచివాలయం - 2 భవనాన్ని, సీసీ రోడ్లను మరియు ఆర్వోవాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తారు. ఉదయం 10.00 లకు గిద్దలూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో దివ్యాంగులకు అలెంకో సంస్థ వారి బ్యాటరీ వాహనాలను అందచేస్తారు. గిద్దలూరు నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆప్రకటనలో కోరింది ఆహ్వానిస్తున్నాము. శుక్రవారం రాత్రికే ఎంపీ మాగుంట గిద్దలూరు చేరుకొనున్నారు

# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలసిన వైకాపా నేతలు



**పొదిలి, పెన్ పవర్, సెప్టెంబర్ 11**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైకాపా నేతలు కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు లు కలిశారు. శు క్రవారం నాడు తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని, తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే తదుపరి కార్యాచరణ గురించి ఆయన పలు సూచనలు సలహాలను అందించారు.

# మట్టి వినాయకుని పూజిద్దాం

## ప్రధానోపాధ్యాయురాలు జె భారతి

**సి.ఎస్.పురం, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఆనికాలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె. భారతి సూచించారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మండలంలోని ఆనికాలపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలగదన్నారు. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల సహజసిద్ధమైన మట్టి విగ్రహాలనే వినియోగించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేయించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వయంగా విగ్రహాలను తయారుచేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ షేక్ షహనాజ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఆక్స్ ఫర్డ్‌లో ఘనంగా ముందస్తు వినాయక చవితి వేడుకలు

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 11**

పట్టణంలోని బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ పాఠశాల లో శుక్రవారం ముందస్తు వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే ఉద్దేశంతో విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సాంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గణనాథునికి వివిధ రకాల పత్రాలతో పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. చిన్నారుల భక్తిగీతాలు, సంప్రదాయ కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ వినాయక చవితి మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. విద్యార్థులు చిన్ననాటి నుంచే మన పండుగల విశిష్టతను, వాటి వెనుక ఉన్న మంచి సందేశాలను తెలుసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని తెలిపారు. మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా ప్రకృతిని కాపాడే మంచి ఆలోచనను పిల్లల్లో పెంపొందించవచ్చు" అని అన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి. బాల భాస్కరరావు మాట్లాడుతూ వినాయకుడు జ్ఞానం, వివేకం, విజయానికి ప్రతీకనీ, విద్యార్థులు గణేశుని ఆశీస్సులతో మంచి విద్యను అభ్యసిస్తూ, క్రమశిక్షణ, పట్టుదల,



సత్ప్రవర్తనను అలవర్చుకోవాలని పేర్కొన్నారు. పండుగలను కేవలం వేడుకలుగా కాకుండా వాటి ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే అవకాశాలుగా మలచుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. పండుగల సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రకృతికి హాని కలగకుండా పర్యావరణహిత పద్ధతులను పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బెజవాడ నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పెన్షన్ దరఖాస్తుల నమోదు వేగవంతం చేయాలి





**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 11 :**

అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత పెన్షన్లు అందేలా, పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి కె.ఫణింద్ర కుమార్ అధికారులను ఆదేశించారు. కొనకనమిట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే హౌస్ ట్యాక్స్ వసూళ్లలో పురోగతి సాధించాలని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఫణింద్ర కుమార్ సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఈఓపీఆర్డీ శ్రీదేవి, తహసీల్దార్ కిషోర్, ఏపీవో బుల్లెనరావు, ఏపీఎం సుధాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి పాల్గొన్నారు.

# పెన్షన్ దరఖాస్తుల స్వీకరణకు నేడు సచివాలయాలు పనిచేస్తాయి

## కమీషనర్ ఈ వి రమణ బాబు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబరు 11**

గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 10 స్వర్ణ వార్డు సచివాలయాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లకు సంబంధించిన దరఖాస్తులను అర్జీదారుల నుంచి స్వీకరిస్తున్నారు. దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 16వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో రెండో శనివారం సెలవు దినమైనప్పటికీ స్వర్ణ వార్డు సచివాలయాలు పనిచేస్తాయని అధికారులు తెలిపారు. సిబ్బంది అందుబాటులో ఉంటారని, అర్హులైన దరఖాస్తుదారులు తమ అర్జీలను సమర్పించవచ్చని కమిషనర్ ఈ.వి. రమణ బాబు తెలిపారు. ప్రభుత్వ నూతన మార్గదర్శకాల ప్రకారం పెన్షన్ దరఖాస్తుకు ఇంటి పన్ను ఇవ్వనవసరం లేదని, దరఖాస్తుదారులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

# జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

## ఘన నివాళులు అర్పించిన అటవీ అధికారులు





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

గిద్దలూరు అటవీ డివిజన్‌లో జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అటవీ సంరక్షణ విధి నిర్వహణలో కలప స్మగ్లర్లు, అడవి జంతువుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ పీటీ నిషా కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గిద్దలూరు డివిజన్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది, ఏపీ జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ గిద్దలూరు యూనిట్ సభ్యులు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలను ఆత్మ స్థైర్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అటవీ సంరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించి అమరులైన అటవీ సిబ్బంది సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# మండల స్థాయిలో సత్తా చాటిన డా. బీ. ఆర్. అంబేద్కర్ గురుకులం విద్యార్థులు





**అర్ధవీడు, పెన్ పవర్, సెప్టెంబర్ 11**

అర్ధవీడు జనవిజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాలలో జరిగిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో డా. బీ.ఆర్.అంబేద్కర్ గురుకులం విద్యార్థులు 8,9,10 తరగతులకు చెందిన టి. అభిలాష్, యస్ కళ్యాణ్, ఎన్ బాలకృష్ణ లు అధిక మార్కులు సాధించి జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ఎంపికైనట్లు మండల అధ్యక్షులు అటుకర మల్లికార్జున రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ యస్. కె. నాజర్ బాబు ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో పోటీతత్వం ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. మండల గౌరవ అధ్యక్షులు యం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించాలన్నారు. అందుకు చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతో దోహద పడతాయన్నారు. మండల ప్రధాన కార్యదర్శి యం కేసిరెడ్డి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగంలో ఎంతో అభివృద్ధి సాధించాం కానీ ప్రజలలో ఉండే మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసాలతో వెనకబడుతున్నారన్నారు. జెవివి నాయకులు గురవయ్య మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జెవివి నాయకులు రవికిరణ్, మల్లికార్జున రెడ్డి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# వినాయక చవితి విగ్రహాలకు అనుమతి తప్పనిసరి : ఎస్.ఐ శ్రీకాంత్

**కొనకనమిట్ల,పెన్ పవర్ సెప్టెంబర్ 11 :**

వినాయక చవితి పండగ సందర్భంగా మండలంలో శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని కొనకనమిట్ల ఎస్.ఐ శ్రీకాంత్ మండల ప్రజలకు సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలనుకునే నిర్వాహకులు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. విగ్రహాల ఏర్పాటు సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాలు ఏర్పాటు చేస్తే నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నిర్వహించే ఊరేగింపుల్లో డీజేలు, అధిక శబ్దాన్ని కలిగించే సౌండ్ పరికరాలను వినియోగించరాదని ఎస్.ఐ స్పష్టం చేశారు. ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని




కోరారు. పండగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించాలని ఎస్.ఐ శ్రీకాంత్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుకు ప్రతిభా పురస్కారాలు అందజేత





**ఒంగోలు కల్చరల్, పెన్ పవర్ సెప్టెంబర్ 11**

ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ఒంగోలు బ్రాంచ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం శు క్రవారం బ్రాంచ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ఇన్‌చార్జి డైరెక్టర్ కె.శ్రీకాంత్ మాట్లాడుతూ సభ్యుల సంక్షేమం కోసం ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. బ్యాంకు సభ్యుల పిల్లలు విద్యా రంగంలో ప్రతిభ కనబరిచినప్పుడు వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించడం బ్యాంకు ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఒంగోలు బ్రాంచ్ పరిధిలో 10వ తరగతికి చెందిన 8 మందికి రూ 5000/- చొప్పున , ఇంటర్మీడియట్‌కు చెందిన 8 మందికి రూ.7500/- చొప్పున, మొత్తం 16 మంది విద్యార్థులకు రూ. లక్ష రూపాయల నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. బ్యాంక్ డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ ప్రోత్సాహాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మాజీ బోర్డ్ మెంబెర్ వడ్డేల సింగయ్య, తిరుపతి జోనల్ మేనేజర్ వీరవల్లి బంగారు బాబు, ఒంగోలు బ్రాంచ్ మేనేజర్ జి.దిలీప్ పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# సమయపాలనతో నాణ్యమైన విద్య అందించాలి -ఉప విద్యాశాఖాధికారి జి సంజీవి




సి.ఎస్.పురం,పెన్ పవర్ సెప్టెంబర్ 11

మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కనిగిరి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి జి. సంజీవి సూచించారు. సి.ఎస్.పురం మండల విద్యాశాఖాధికారి-2గా విధులు నిర్వహిస్తూ డైట్ సీనియర్ అధ్యాపకునిగా ఉద్యోగోన్నతిపై బదిలీ అయిన రాజాల కొండారెడ్డి సన్మాన కార్యక్రమం మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప విద్యాశాఖాధికారి సంజీవి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరై విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించేలా బోధన సాగించాలని సూచించారు. విద్యాశాఖకు సంబంధించిన నివేదికలను ప్రధానోపాధ్యాయులు సకాలంలో కార్యాలయాలకు అందించాలని తెలిపారు.విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన రాజాల కొండారెడ్డి సేవలను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని సంజీవి సూచించారు. అనంతరం ఉద్యోగోన్నతిపై డైట్ బదిలీ అయిన రాజాల కొండారెడ్డిని ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, యుటిఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు జె ప్రసాదరావు, బూదాల డేవిడ్ మరియు కనిగిరి, పీసీ పల్లి, వెలిగండ్ల హనుమంతునిపాడు మండల విద్యాశాఖాధికారులు నారాయణరెడ్డి, ఆర్ శ్రీనివాసులు, డి రామిరెడ్డి, ఎస్ రమణయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# దుమ్మాకొట్టిన ఐఏఎస్ అధికారులు...
# సీఎం చంద్రబాబుకు షాక్!




**హైదరాబాద్ పెన్ పవర్:** రాజధాని అమరావతిలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి 28 జిల్లాల కలెక్టర్లతోపాటు సెక్రటరీలు, నూణలు హాజరు కావాల్సివుంది. అయితే కొందరు ఐఏఎస్ అధికారులు ముందస్తు సమాచారం లేకుండా సమావేశానికి గైర్హాజరు కావడాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గమనించారు. తన ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుంటే ఐఏఎస్ అధికారులు ఎలాంటి అనుమతి లేకుండా దుమ్మా కొట్టడంపై సీరియస్ అయ్యారు. ఏం తమాషానా? అంటూ గైర్హాజరు అయిన అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్ ను ఆదేశించారు.దముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సుకు కొందరు సీనియర్ అధికారులు గైర్హాజరు కావడం చర్చనీయాంశం అయింది. శాఖల వారీగా సమీక్ష నిర్వహిస్తున్న సమయంలో కొందరు అధికారులు లేకపోవడాన్ని సీఎం గమనించారు. ఒకరిద్దరు ఇతర పనులతో రాలేకపోయినట్లు సీఎస్ వివరించారు. అదేసమయంలో సమాచారం ఇవ్వకుండా ఉండిపోయిన అధికారుల విషయంలో మౌనం వహించారు. దీంతో సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కీలకమైన సమావేశానికి బాధ్యత గల అధికారులు రాకపోతే ఎలా అంటూ ప్రశ్నించారు. వాట్సాప్ మెసేజులపై చూపిస్తున్న శ్రద్ధ ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో చూపడం లేదని సీఎం మండిపడ్డారు.

కలెక్టర్ల సమావేశానికి ఫోన్లు లేకుండా రావాలని తాను ముందే చెప్పానని సీఎం వ్యాఖ్యానించారు. అయినప్పటికీ చాలా మంది అధికారులు ఫోన్లు తీసుకుని రావడం, సమావేశ మందిరం బయట తమ సిబ్బందికి అప్పగించి మాటమాటకి వాట్సాప్ మెసేజులను చూసుకోవడానికి బయటకు వెళుతుండటం సీఎం ఆగ్రహానికి కారణమైందని అంటున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తాను ఎంతో ఓపికగా సమావేశం కొనసాగిస్తుంటే, కలెక్టర్లు కనీసం 12 గంటలు కదలకుండా కూర్చోలేకపోతున్నారని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు.

కాగా, కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేయడంపై విస్తృత చర్చ జరుగుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు సీఎంతోపాటు మంత్రులు, ఆయా శాఖల విభాగాధిపతులు, కలెక్టర్లు హాజరు అవుతారు. అయితే గతంలో లేనట్లు ఈ సారి సమావేశాలకు ఫోన్లు తేవొద్దని సీఎం ముందే ఆదేశించారు. అయినప్పటికీ అధికారిక విధులలో బిజీగా ఉండే అధికారులు తమతో ఫోన్లు తీసుకురావడం తప్పనిసరిగా మారిందని అంటున్నారు.

అర్జంటు సమాచారం, ఇతర అధికారిక ఉత్తరప్రత్యుత్తరాలు అన్నీ ఫోన్లలో జరుగుతున్న సమయంలో ఫోన్ లేకుండా ఎలా? అని కొందరు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఫోన్లు వెంట ఉండటం వల్ల అధికారులు తాను చెప్పే అంశాలపై శ్రద్ధ వహించలేకపోతున్నారని సీఎం భావిస్తున్నారని చెబుతున్నారు. ఇక సమావేశానికి ఫోన్లు తీసుకురావడం, ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో ఎక్కువ సమయం తీసుకోవడంపై సీఎం అసంతృప్తికి లోనరయ్యారని అంటున్నారు. దీంతో సమావేశంలోనే అందరినీ హెచ్చరిస్తూ దుమ్మా కొట్టిన వారి పేర్లు చదివి హెచ్చరికలు పంపారని అంటున్నారు. ఇక మంత్రులు కూడా ఇలాంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని మందలించారు.

# చిన్న శ్రీను చేరిక.. టీడీపీలో వారికి ఇష్టం లేదు!!

**హైదరాబాద్ పెన్ పవర్:** విజయనగరం జిల్లా పరిషత్ చైర్మను, వైసీపీ కీలక నేత బొత్స మేనల్లుడు చిన్న శ్రీను టీడీపీలో చేరడం ఆ పార్టీలో విస్తృత చర్చకు దారితీస్తోంది. చిన్న శ్రీనుతో ఇప్పటివరకు యుద్ధం చేసిన వారిలో ఎక్కువ మంది ఆయన పార్టీలో రాకను జీర్ణించుకోలేకపోతున్నారని అంటున్నారు. అలా అని అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించలేక తీవ్ర అంతర్మథనానికి లోనవుతున్నారని ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా జడ్పీ చైర్మనుగా సర్వం తానై రాజకీయం నడిపిన చిన్నశ్రీనుతో టీడీపీకి చెందిన అనేక మంది నాయకులు నువ్వా-నేనా అన్నట్లు తలపడ్డామని, పరస్పర విమర్శలతో గత ఎన్నికల్లో చిన్నశ్రీనును నైతికంగా ఓడించామని చెబుతున్నారు. అలాంటి వ్యక్తిని ఇప్పుడు తమ పక్కన కూర్చోబెట్టుకుని ఎలా సమర్థించాలో అర్థం కావడం లేదని పలువురు టీడీపీ సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు.రెండు రోజుల క్రితం వైసీపీకి రాజీనామా ప్రకటించిన జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను ఆ వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో ప్రత్యక్షమై అందరికీ షాక్ ఇచ్చారని అంటున్నారు. తాను వైసీపీని వీడుతానని కానీ, టీడీపీలో చేరతానని కానీ ఏ ఒక్కరికి ముందుగా చెప్పని చిన్న శ్రీను అత్యంత రహస్యంగా వ్యవహరించి ఆఖరి నిమిషంలో తన వ్యూహాన్ని బయటపెట్టారని చెబుతున్నారు. ఇక ముఖ్యమంత్రి నివాసానికి చిన్న శ్రీను చేరుకుంటారని నిర్ధారించుకున్న కాసేపటికే జిల్లాలో ప్రజాప్రతినిధులు, సీనియర్లకు సమాచారం ఇచ్చారని అంటున్నారు. అంతేకాకుండా జిల్లా నేతలు అంతా మంగళగిరిలో నిర్వహిస్తున్న లీడర్ షిప్ సమ్మిట్ లో ఉండటంతో అందరినీ ముఖ్యమంత్రి నివాసానికి రావాల్సిందిగా ఆదేశించారని అంటున్నారు.ఇక సీఎం కార్యాలయ సిబ్బంది సూచనలతో ఉండవల్లిలో చంద్రబాబు నివాసానికి వెళ్లిన తర్వాత అక్కడ చిన్నశ్రీనును చూసిన పార్టీ నేతలు షాక్ కు గురయ్యారని చెబుతున్నారు. అప్పటికి కొద్దిసేపటి క్రితమే ఆయన పార్టీలో చేరతారని సమాచారం ఇచ్చి, ఆ వెంటనే కండువా కప్పేలా జరిగిన ఏర్పాట్లు చూసి టీడీపీ సీనియర్లు ఆశ్చర్యపోయారని చెబుతున్నారు. స్థానిక ఎన్నికల దృష్ట్యా పార్టీలో చేరికలను ప్రోత్సహించాల్సివున్నప్పటికీ జిల్లా స్థాయి నేత పార్టీలోకి వచ్చేముందు తమకు కనీస సమాచారం ఇవ్వలేదని కొందరు నేతలు అంతర్గత సంభాషణల్లో నొచ్చుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది.విజయనగరం జిల్లాలో టీడీపీ నేతలకు వ్యతిరేకంగా చిన్నశ్రీను సుదీర్ఘంగా రాజకీయం నడిపారు. కాంగ్రెస్, వైసీపీ పార్టీల తరఫున తెరముందు బొత్స, ఆయన సోదరులు, ఇతర కుటుంబ సభ్యులు రాజకీయం చేస్తే వారందరికీ వెన్నుదన్నుగా నిలుస్తూ తెరవెనుక చక్రం తిప్పి, వారి విజయానికి తగిన వ్యూహాలు రచించడం చిన్నశ్రీను చూసేవారని చెబుతున్నారు. అయితే బొత్స కుటుంబ రాజకీయం ఇలా కొనసాగినంత వరకు చిన్నశ్రీనుతో టీడీపీకి పెద్దగా ఇబ్బంది లేదని అంటున్నారు. కానీ, 2021లో ఆయన జడ్పీ చైర్మనుగా తెరముందుకు వచ్చిన తర్వాత రాజకీయం పూర్తిగా మారిపోయిందని అంటున్నారు.



రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ అనుసరించిన విధానాలనే చిన్న శ్రీను కూడా విజయనగరంలో అమలు చేయడంతో రాజకీయ కక్ష సాధింపులు ఎక్కువగా సాగాయని, తమ కార్యకర్తలు కేసులు ఎదుర్కొన్నారని, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడ్డారని టీడీపీలోని కొందరు నేతలు ఎత్తిచూపుతున్నారు. అంతేకాకుండా పలువురు టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ పోస్టుల ద్వారా తమ నిరసన వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. సామాజిక, రాజకీయ సమీకరణాల పేరుతో ప్రత్యర్థులను పార్టీలోకి తేవడం వల్ల సొంత కేడర్ నష్టపోతుందన్న విషయాన్ని పార్టీ అధిష్టానం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.

కాగా, చిన్నశ్రీను చేరికను టీడీపీలో జిల్లాస్థాయి నేతలు వ్యతిరేకిస్తున్నప్పటికీ కొందరు నేతలు మాత్రం స్వాగతిస్తున్నారని అంటున్నారు. చిన్నశ్రీనును తీసుకోవడం వల్ల వైసీపీ వెన్నుముక విరిచేసినట్లైందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం జిల్లాలో ఉన్న నేతల్లో దూకుడుగా రాజకీయం చేసే నేతలు తక్కువగా ఉన్నారని, ఉన్న ఒకరిద్దరికి చిన్నశ్రీను జత కలిస్తే భవిష్యత్తులో పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్న వారు సైతం ఎక్కువగానే ఉన్నారంటున్నారు. ఇప్పటివరకు జిల్లాకు పెద్ద దిక్కుగా వ్యవహరించిన అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా వెళ్లిపోవడం, మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఇప్పటికీ జిల్లాపై పట్టుసాధించలేకపోవడం వల్ల చిన్న శ్రీను రాక కలిసివస్తుందని మరికొందరు సమర్థిస్తున్నారు. మొత్తానికి చిన్న శ్రీను టీడీపీ కండువా కప్పుకోవడంపై ఆ పార్టీలో రెండు రోజులుగా వాడివేడి చర్చలు కొనసాగుతూనే ఉన్నాయని అంటున్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి పరీక్షలు



**పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక వారు మండల స్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ కు ఆరు ఉన్నత పాఠశాల విద్యార్థులు, రెండు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో చెన్ను పాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు వి మహేశ్వరి, వెన్నపూస పావని, కే వినోద్ అలాగే ప్రవేట్ పాఠశాల కు చెందిన విద్యార్థులు ఎన్ బేబీ అశ్రుత, జి శ్యాం సాయి రెడ్డి, పి నిహారికలు ప్రథమ స్థానంలో నిలిచారు. ఎంఈఓ రవిచంద్రబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని కష్టపడి చదివి అన్ని రంగాల్లో విజేతలుగా రాణించాలని విద్యార్థులు తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 సుబ్బరామయ్య, ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు ఉన్నం వెంకట్రావు, డివిజన్ కార్యదర్శి మహబూబ్ బాషా,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పొగ నారుమాళ్లపై రైతులుకు అవగాహన



**పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

మండల కేంద్రమైన పొన్నలూరులో 26వ పొగాకు వేలం కేంద్రం వారు పొగాకు నర్సరీ రైతులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. దీనిలో భాగంగా పొగాకు బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్ మాట్లాడుతూ నర్సరీ దశ నుంచే పంటలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యవంతమైన, నాణ్యమైన మొక్కలను మాత్రమే పొలాల్లో నాటాలని రైతులకు సూచించారు. నాణ్యత ఆధారంగా అధిక ధరలు పొందేందుకు అనుసరించాల్సిన సాగు పద్ధతులపై రైతులు అవగాహన కల్పించారు. నాణ్యమైన పంట ఉత్పత్తి నియంత్రణ సాధించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో జి.ఎల్.కె ప్రసాద్, శకుంతల, చంద్రశేఖర్, ఏ శ్రీనివాసరావు, బ్రిడ్జ్ భూషణ్, నాగరాజు, జి మనీషా, క్షేత్ర సహాయకులు, పొగాకు రైతులు పల్లపోతు సురేంద్ర, కల్లూరి చెంచురామయ్య, కంకణాలు శీను, మండల కృష్ణారావు, రమణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానంలో బసిరెడ్డిపాలెం హైస్కూలు



**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబరు 11:**

మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో బసిరెడ్డిపాలెం హైస్కూలు విద్యార్థులు మరోమారు ప్రథమస్థానం కైవసం చేసుకున్నారు. మండలస్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొని పరీక్షలు వ్రాయగా, బసిరెడ్డిపాలెం హైస్కూలు విద్యార్థులు ప్రదమస్థానంలో నిలువుగా, అభ్యుదయ, చైతన్య పాఠశాల విద్యార్థులు రెండవ స్థానంలో నిలిచారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానోత్సవం నిర్వహించి, పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రసంశపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి ఎం.గోవర్ధన్, ప్రధానోపాధ్యాయులు రామ్ మోహన్, కాపులూరి వెంకటేశ్వర్లు, సోమానాయుడు, కలగారెడ్డి, మధు, బీవీ ఎల్, రాజా, మాల్యాద్రి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీ

**ఒక లారీ డ్రైవర్ మృతి**

**మరొక డ్రైవర్ను వెలికి తీసేందుకు ప్రయత్నిస్తున్న స్థానికులు.**

**కొమరోలు మండలం మధవపల్లె క్రాస్ రోడ్డు సమీపంలో ప్రమాద సంఘటన.**





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 11**

కొమరోలు మండలం మాధవపల్లె క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక లారీ డ్రైవర్ లారీ క్యాబిన్లో చిక్కు కుని మృతి చెందగా, మరో లారీ డ్రైవర్ క్యాబిన్లో చిక్కుకొని మృత్యుతో పోరాడుతున్న సంఘటన జరిగింది. అందిన వివరాల మేరకు కడప జిల్లా వైపు నుంచి కొమరోలు వైపు వస్తున్న ఒక లారీ, మార్కాపురం జిల్లా వైపు నుంచి కడప జిల్లా వైపు వెళుతున్న మరో లారీ అదుపుతప్పి మధవపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఒకదాని నొకటి శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో ఢీకొన్నాయి. ఆ ప్రమాదంలో ఒక లారీ డ్రైవర్ క్యాబిన్ లో చిక్కుకొని తీవ్రంగా గాయపడి మృతి చెందగా, మరో లారీ డ్రైవర్ క్యాబిన్లో లో చిక్కుకుని మృత్యువుతో పోరాడుతున్నాడని, అతనిని కాపాడేందుకు స్థానికులు ప్రయత్నిస్తున్నట్లుగా తెలిసింది సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై నాగేంద్రరావు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్యాబిన్లో చిక్కుకున్న లారీ డ్రైవర్ను ప్రాణాలతో బయటకు తీసేందుకు కృషి చేస్తున్నట్లుగా తెలిసింది. ప్రమాద సంఘటన భీతా వహంగా ఉండటంతో పూర్తి వివరాలు తెలియ రాలేదు.

# 167 జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు వ్యక్తులు దుర్మరణం**



**వలేటివారిపాలెం , పెన్ పవర్ సెప్టెంబర్ 11**

అయ్యవారిపల్లి - మాలకొండ మధ్య 167బి జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై మాలకొండ వైపు వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 కు సమాచారం ఇవ్వడంతో గాయపడిన వ్యక్తిని కందుకూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అతను కూడా మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న వలేటివారిపాలెం ఎస్సై ప్రేమ్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల వివరాలు, ప్రమాదానికి కారణమైన వాహనం వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

